RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 272, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 06 - జనవరి - 2026 , వెల రూ.5/-

## ప్రకృతి, పెద్దలను గౌరవించే పండుగే సంక్రాంతి

- సంక్రాంతి అంటే కేవలం సెలవు దినంకాదు.. తరతరాలుగా కుటుంబసమేతంగా జరుపుకుంటూ వస్తున్న మహత్తర పర్వదినం




- 'నగరజీవనం, చిన్న కుటుంబాల కారణంగా మనం పండగలను మరిచిపోవడం తగదు

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా?.. అయితే ఈ పని చేయండి

- సీపీ సజ్జనార్ కీలక సూచన




- సంక్రాంతికి ఊరెళ్లే వారికి హైదరాబాద్ పోలీసుల సూచనలు
- ఇళ్లకు తాళాలు వేసే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వెల్లడి

## పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం... సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం



అమరావతి/హైదరాబాద్: గోదావరి నదీ జలాల్లో తమకు దక్కాల్సిన వాటా విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులను తాము అంగీకరించలేదని లేదంటూ, సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు మిగతా.. 2లో

# పోలవరం - నల్లమల సాగర్‌పై సుప్రీంలో వాదనలు..

- పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..
- నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలి
- సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన
- కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం.
- మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు.

## విచారణ 12కి వాయిదా



ఢిల్లీ: పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది మిగతా.. 2లో




తెలంగాణలో జనసేన

## కమిటీలన్నీ రద్దు

- ప్రస్తుత కమిటీలను రద్దు చేసినట్టు ప్రకటించిన రామ్ తాళ్లూరి
- కొత్తగా అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు
- త్వరలోనే శాశ్వత కమిటీలను ఏర్పాటు చేయనున్న జనసేన

అమరావతి: తెలంగాణలో జనసేన పార్టీకి కొత్త ఊపిరి పోసేలా హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జనసేన కమిటీలన్నిటినీ రద్దు "మిగతా.. 2లో

## విశాఖ రిఫైనరీలో కీలక ముందడుగు..

- ★ఆత్మనిర్భర్ భారత్‌లో మరో మైలురాయి: సీఎం చంద్రబాబు
- ★విశాఖ రిఫైనరీలో రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ ప్రారంభం



అమరావతి: విశాఖపట్నంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) రిఫైనరీలో కొత్తగా ఏర్పాటు చేసిన రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ విజయవంతంగా ప్రారంభమైంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ సాధించిన మరో కీలక మైలురాయి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ ప్రాజెక్టుపై చేసిన ట్వీట్‌కు చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "విశాఖ రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టులో భాగంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అత్యంత బరువైన మూడు రియాక్టర్లు ఇక్కడ ఉండటం విశేషం" మిగతా.. 2లో

# 'గృహలక్ష్మి'పథకం ఇళ్లకు మోక్షం

- ★'గృహలక్ష్మి'కి ఇందిరమ్మ ఆశీర్వాదం!
- ★గత ప్రభుత్వంలో మొదలైన ఇళ్లకు నిధుల విడుదలకు యోచన
- ★డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు.. ఆపై గృహలక్ష్మి
- ★ఇందిరమ్మ కాని ఇందిరమ్మ ఇళ్లు




హైదరాబాద్: 'గృహలక్ష్మి'పథకం ఇళ్లకు ఎట్టకేలకు మోక్షం కలగనుంది. ఆ ఇళ్లను కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకంలోకి తేవాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఆ లబ్ధిదారుల అర్హత వివరాలను పరిశీలించి, ఇందిరమ్మ పథకం కింద నిధులు విడుదల చేసి వాటిని పూర్తి చేయాలని భావిస్తోంది. త్వరలో దీనికి సంబంధించి తుది నిర్ణయం వెలువడనుంది. ఇందిరమ్మ పథకాన్ని మిగతా.. 2లో

# మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక

- ★గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన సీఎం చంద్రబాబు
- ★రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి




అమరావతి: మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక "మిగతా.. 2లో






## "పోలవరం-నల్లమల" ను అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నాం

- భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు చూపిస్తున్న లేఖకు దీనికి సంబంధం లేదు
- ఇంటర్‌స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)కు లేఖ
- "మా అభిప్రాయంతో జీఆర్ఎంబీ కూడా సమర్థించింది



## తెలంగాణలో మళ్లీ పెరగనున్న చలి తీవ్రత.. ఏపీలో 9 నుంచి వర్షాలు!

- నేటి నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా తగ్గనున్న రాత్రి ఉష్ణోగ్రతలు
- రాబోయే రెండు రోజులు దట్టమైన పొగమంచు కురిసే అవకాశం
- డిసెంబర్ మొదటి వారంలో నెలకొన్న కోల్డ్‌వేవ్ పరిస్థితులు పునరావృతం

హైదరాబాద్/అమరావతి: తెలంగాణలో తగ్గుముఖం పట్టిన చలి తీవ్రత మళ్లీ పెరగనుంది. సోమవారం నుంచి వారం రోజుల పాటు (జనవరి 5-12 వరకు) రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతాయని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. గజగజ వణికించేలా చలిగాలులు వీస్తాయని, డిసెంబర్ మొదటి వారంలో మిగతా.. 2లో

## వ్యక్తిగా వెళుతున్నా... రాజకీయ శక్తిగా తిరిగి వస్తా

- రాజకీయ పార్టీపై కవిత కీలక ప్రకటన
- తెలంగాణ జాగృతి త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరిస్తుందన్న కవిత
- వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తామని వెల్లడి
- తనది ఆస్తుల పంచాయితీ కాదని, ఆత్మగౌరవ పంచాయితీ అన్న కవిత




హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై కీలక ప్రకటన చేశారు. తన సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరిస్తుందని, అందరూ తనను ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. శాసనమండలిలో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారబోతోందని, రాబోయే ఎన్నికల్లో మిగతా.. 2లో




## 10 లక్షల మంది విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేయనున్న స్టాలిన్

'ప్రపంచం మీ చేతుల్లో' పేరుతో ప్రతిష్ఠాత్మక పథకాన్ని ప్రారంభించనున్న సీఎం స్టాలిన్

ప్రభుత్వ ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్, ఆర్ట్స్ అండ్ సైన్స్

# విశాఖ రిఫైనరీలో కీలక ముందడుగు..

మొదటి పేజి తరువాయి

మూడు రియాక్టర్లు ఇక్కడ ఉండటం విశేషం" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ఈ అప్‌గ్రేడ్ వల్ల ప్రాంతీయ ఇంధన అవసరాలు తీరడంతో పాటు సామాజిక-ఆర్థిక వృద్ధికి కూడా ఊతం లభిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు ఈ ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పందిస్తూ.. ఇది దేశీయ ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. దాదాపు 2,200 మెట్రిక్ టన్నుల బరువున్న మూడు భారీ రియాక్టర్లను పూర్తిగా దేశీయంగానే తయారు చేసి, అసెంబుల్ చేశారని ఆయన వెల్లడించారు. 3.55 ఎమ్ఎమ్‌టీపీఏ సామర్థ్యం గల ఈ యూనిట్, అత్యాధునిక టెక్నాలజీతో తక్కువ విలువైన ముడి చమురు అవశేషాలను 93 శాతం వరకు అధిక విలువైన ఉత్పత్తులుగా మారుస్తుందని తెలిపారు. తూర్పు తీరంలో అత్యంత పురాతనమైన విశాఖ రిఫైనరీని 1956లో కాల్టెక్స్ ఆయిల్ రిఫైనింగ్ ఇండియా 0.675 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ప్రారంభించింది. 1978 నుంచి ఇది హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ యాజమాన్యంలో నడుస్తోంది.

# తెలంగాణలో జనసేన కమిటీలన్నీ రద్దు

మొదటి పేజి తరువాయి

ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జనసేన కమిటీలన్నిటినీ రద్దు చేస్తున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగాలకు చెందిన కమిటీలను పూర్తిగా తీసేసి, వాటి స్థానంలో తాత్కాలిక అడ్‌హాక్ కమిటీలను నియమించారు. ఈ అడ్‌హాక్ కమిటీలు మొత్తం 30 రోజుల పాటు పనిచేస్తాయి. ఈ కమిటీ సభ్యులు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 వార్డులకు వెళ్లి విస్తృతంగా పర్యటిస్తారు. అక్కడ చురుకైన కార్యకర్తలను గుర్తించి, ప్రతి వార్డు నుంచి కనీసం ఐదుగురు సభ్యుల జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయానికి సమర్పిస్తారు. ఈ నివేదికల ఆధారంగా త్వరలోనే కొత్త శాశ్వత కమిటీలను ప్రకటించి, పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్ఠం చేయనున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణతో తెలంగాణలో జనసేనకు కొత్త జోష్ వచ్చి, క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పవన్ నాయకత్వంలో పార్టీ మరింత చురుగ్గా ముందుకు సాగుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# మండలిలో కంటతడి పెట్టిన ఎమ్మెల్సీ కవిత..

హైదరాబాద్: 'బీఆర్ఎస్ పార్టీలో ఏ బాధ్యత అప్పజెప్పినా చిత్తశుద్ధితో నిర్వర్తించా.. పార్టీలో, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు నన్ను దారుణంగా అవమానించి బయటకుపంపించారు" అంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసనమండలిలో కంటతడి పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చుట్టూ ఉన్న కొంతమంది నాయకులు తనను ఎన్నో సందర్భాలలో అవమానించారని చెప్పారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ఇచ్చినా చైర్మన్ ఆమోదం తెలపకపోవడంతో మండలి వేదికగా తన ఆవేదన వెల్లడించేందుకు సభకు వచ్చానని ఆమె పేర్కొన్నారు. శాసనమండలిలో కవిత మాట్లాడుతూ... 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించామని చెప్పారు. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోతే రాష్ట్రంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పార్టీలో అవినీతిని ప్రశ్నిస్తే తనపై కక్షగట్టారని ఆరోపించారు. ఈడీ, సీబీఐలతో పోరాడేటప్పుడు పార్టీ తనకు అండగా నిలవలేదని, కేసీఆర్‌పై కక్షతో బీజేపీ తనను జైలులో పెట్టించినా పార్టీ ఆదుకోలేదని కవిత విమర్శించారు.

### అన్నింటా అవినీతే..

"అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు.. అన్నింటా అవినీతి జరిగింది. సిద్దిపేటలో నిర్మించిన కలెక్టరేట్ ఒక్క వర్షానికే కొట్టుకుపోయింది. అమరవీరులకు తగిన గుర్తింపు ఇవ్వాలని, ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీ వేదికల్లో డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగాను. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నిమార్లు కోరినా ఉపయోగం లేకుండా పోయింది. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కాళేశ్వరం విషయంలో కేసీఆర్ పై వచ్చిన ఆరోపణలను బీఆర్ఎస్ లో పెద్ద నాయకులమని చెప్పుకునే వాళ్లు ఎవరూ స్పందించలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేర్లు మీడియాకు వెల్లడించాను" అని కవిత అన్నారు.

# 'గృహలక్ష్మి'పథకం ఇళ్లకు మోక్షం

మొదటి పేజి తరువాయి

ఇందిరమ్మ పథకాన్ని ప్రకటించిన వెంటనే కొందరు పేదలు అత్యుత్సాహంతో ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. కానీ, తుది జాబితాలో చోటు దక్కక వారికి నిధులు అందలేదు. దీంతో ఆ ఇళ్లు కూడా అసంపూర్తిగా ఉన్నాయి. ఈ రెండు రకాల అసంపూర్తి ఇళ్లు కలిపి దాదాపు 13 వేల వరకు ఉంటాయని అంచనా. ఈ మొత్తం ఇళ్లను ఇందిరమ్మ పథకంలోకి తీసుకురానున్నారు.

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు.. ఆపై గృహలక్ష్మి

గత ప్రభుత్వం రెండు బెడ్ రూమ్‌ల ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. దానికి నిధుల సమస్య రావటంతో ఆ ఇళ్లను పూర్తి చేయలేక మధ్యలో వదిలేసింది. ఎన్నికల ముందు గృహలక్ష్మి పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం యూనిట్ కాస్ట్ రూ.5 లక్షలు కాగా, గృహలక్ష్మి పథకంలో అది రూ.3 లక్షలు మాత్రమే. రూ.3 లక్షలను కిస్తీల వారీగా లబ్ధిదారులకే చెల్లిస్తూ వారే ఇళ్లను నిర్మించుకునేలా దాన్ని ప్రకటించింది. దాదాపు పది వేల మంది ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించుకున్నారు. ఎన్నికల కోడ్ వల్ల నిధులు కూడా విడుదల కాలేదు. ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించటంతో, ఆ పథకం అధికారికంగా రద్దయింది. దీంతో ప్రారంభించుకున్న ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం మొండిగోడలు వెక్కిరిస్తున్నాయి. తమకు న్యాయం చేయాలంటూ ఆ లబ్ధిదారులు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నారు. వచ్చే ఏప్రిల్‌లో మలి విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు ఉండనున్నందున, ఈ గృహలక్ష్మి ఇళ్లను కూడా ఇందిరమ్మ పరిధిలోకి తీసుకొచ్చి వాటికి నిధులు విడుదల చేసే విషయమై తదుపరి కేబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రకటించిన వెంటనే కొందరు పేదలు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. తదుపరి జాబితాలో తమకు చోటు దక్కుతుందో లేదో అన్న ఉద్దేశంతో, ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తే చోటు ఖాయమవుతుందనుకున్నారు. కానీ, వారికి చోటు దక్కలేదు. జాబితాలో వారి పేరు లేనందున ఇందిరమ్మ నిధులు వారికి అందటం లేదు. అలా ముందే ప్రారంభించుకున్న ఇళ్ల సంఖ్య మూడు వేల వరకు ఉందని ఇటీవల అధికారులు గుర్తించారు. మలి విడతలో వీరికి కూడా నిధులు చెల్లిస్తే బాగుంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

# పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం... సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

మొదటి పేజి తరువాయి

వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయ నిపుణులతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టును వ్యతిరేకించేందుకు న్యాయపరమైన చర్యలను తెలంగాణ ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో భేటీ అయ్యారు. కోర్టులో రాష్ట్రం తరఫున సమర్థవంతమైన, బలమైన వాదనలు వినిపించాలని వారు న్యాయ నిపుణులను కోరారు. అవసరమైన అన్ని పత్రాలు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం కార్యాలయం అప్రమత్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా పోలవరం ప్రాజెక్టును బనకచర్ల లేదా నల్లమల సాగర్‌తో అనుసంధానించే విస్తరణ పనులను ఏపీ ప్రభుత్వం చేపడుతోందని పిటిషన్‌లో ఆరోపించింది. ఈ పనులను తక్షణమే ఆపాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని కోరింది. ఆమోదించిన అసలు డిజైన్ ప్రకారమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరగాలని స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నల్లమల సాగర్ ప్రాజెక్టు నివేదికలను పరిశీలించడాన్ని కూడా పిటిషన్‌లో తప్పుబట్టింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించి ఏపీ ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేస్తోందని, ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, ఆర్థిక సహాయం నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ పిటిషన్ త్వరలో సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.

## తెలంగాణలో మళ్లీ పెరగనున్న చలి తీవ్రత..
# ఏపీలో 9 నుంచి వర్షాలు!

మొదటి పేజి తరువాయి

డిసెంబర్ మొదటి వారంలో ఉన్నటువంటి 'కోల్డ్‌వేవ్' పరిస్థితులు మళ్లీ తలెత్తుతాయని పేర్కొన్నారు. రాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా రాత్రి, ఉదయం వేళల్లో దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది. పగటి ఉష్ణోగ్రతలు కూడా 25-26 డిగ్రీల మధ్యనే నమోదయ్యే అవకాశం ఉంది. ఇక శనివారం రాత్రి సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 11.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఏపీలో వర్షాలు... బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ నెల 8వ తేదీ తర్వాత శ్రీలంక సమీపంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీని ప్రభావంతో ఈ నెల 9వ తేదీ నుంచి తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు.

## పోలవరం - నల్లమల సాగర్‌పై సుప్రీంలో వాదనలు..
# విచారణ 12కి వాయిదా

మొదటి పేజి తరువాయి

కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. ఈ ప్రాజెక్టుతో గోదావరిలో తమ వాటా తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు పరిష్కారాలను సుప్రీంకోర్టు సూచించింది. 1. సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన 2. కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం. 3. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు.

జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు.. అంతకుముందు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ప్లానింగ్ దశలోనే ఉంది కదా?. ప్లానింగ్ డాక్యుమెంటేషన్ ప్రిపరేషన్‌కి ఏపీ నిధులే వృథా అవుతాయి కదా?. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేసింది. ఈ పిటిషన్ విచారణ అర్హతను పరిశీలిస్తున్నాం. సివిల్ సూట్ ఫైల్ చేస్తేనే సమగ్రంగా విచారణ జరపవచ్చు. ప్రాజెక్టు ఆపాలన్న మీ అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వ కమిటీ పరిశీలించేలా చూడమని ఆదేశాలు ఇస్తాం. అలాగే మధ్యవర్తిత్వం ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేయండి అని అన్నారు.

ఏకపక్షంగా నిర్మాణం.. అనంతరం, తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ..'వరద జలాల పేరుతో మాకు కేటాయించిన నీటి వాటాను తరలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. ప్రాజెక్టుపై వెంటనే సుప్రీంకోర్టు స్టే ఇవ్వాలి. గోదావరిలో తెలంగాణకు 968 టీఎంసీల నీటి వాటా ఉంది. పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్టుతో మా వాటా తగ్గుతుంది. ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను ఏపీ పట్టించుకోవడం లేదు. సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలో ఇటీవల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ప్రాజెక్టును ఆపే అధికారం లేదు. సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకొని ఈ ప్రాజెక్టును ఆపాలన్నారు.

రాష్ట్ర ప్రాజెక్ట్ మాత్రమే.. మరోవైపు.. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ..'పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టులో మేము నిబంధనలు ఉల్లంఘించలేదు. కేవలం మేము ప్లాన్ రెడీ చేసుకుంటున్నాం. సముద్ర జలాలు వృథా అవుతున్నాయి. వాటిని రాయలసీమకి అందించాలనుకుంటున్నాం. ఇది రాష్ట్ర ప్రాజెక్టు మాత్రమే జాతీయ ప్రాజెక్టు కాదు. మా రాష్ట్ర అవసరాలపైన ప్లానింగ్ చేసుకునే అధికారం ఉంది. మేము పీఎఫ్ఆర్, డీపీఆర్‌లను తయారు చేస్తున్నామని అని తెలిపారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు సూచించిన పరిష్కారాలపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయాన్ని తెలుసుకునేందుకు సమయం ఇవ్వాలని అభిషేక్ సింఘ్వీ కోరారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు.

అభ్యంతరం ఎందుకు?.. ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. "భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు - నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు" అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు.

# మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక

మొదటి పేజి తరువాయి

రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు. "'నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం' అని గర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్'' అని ప్రశంసించారు. 1985లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భాషను సులభంగా పరిరక్షించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. "ప్రస్తుతం ఎన్నో కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మనం తెలుగులో మాట్లాడితే చాలు, అవి సమాధానం చెబుతున్నాయి. టైప్ చేయడం రాని వారు కూడా సాంకేతికత సాయంతో భాషను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడింది" అని వివరించారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, వాటిని భావి తరాలకు అందించేందుకు ఇలాంటి మహాసభలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి 3న ప్రారంభమైన ఈ మహాసభలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వ్యక్తిగా వెళుతున్నా... రాజకీయ శక్తిగా తిరిగి వస్తా
## రాజకీయ పార్టీపై కవిత కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారబోతోందని, రాబోయే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తామని ప్రకటించారు. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "వ్యక్తిగా సభ నుంచి వెళుతున్నా.. రాజకీయ శక్తిగా తిరిగి వస్తా" అని కవిత ప్రతిజ్ఞ చేశారు. ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ వేదిక రాబోతుందని, విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల కోసం తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. "అవమాన భారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుంది" అని ఆమె పేర్కొన్నారు. సభ నుంచి బయటకు వచ్చాక కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారుల కోసం, వారి ఆశయాల కోసం తెలంగాణ జాగృతి పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానిస్తున్నానని ఆమె అన్నారు. అవినీతి, రైతుల మీద కేసులు, బీఆర్ఎస్ సొంత నాయకులపై కేసులు, ఇంకా మరెన్నో బీఆర్ఎస్‌లో జరిగిన అక్రమాల గురించి తాను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. కుట్రదారులు, తెలంగాణ ద్రోహులు గెలిచారని మండిపడ్డారు. కానీ బీఆర్ఎస్ కోసం కడుపు కట్టుకుని పని చేసిన ఏ నాయకుడు ఉండలేకపోయారని అన్నారు. తాను ఊరుకునే వ్యక్తిని కాదని, కొట్లాడే ఆడబిడ్డనని అన్నారు. నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని నేడు కాంగ్రెస్ కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు. అందుకే తెలంగాణలో ఒక రాజకీయ వేదిక అవసరమని, తెలంగాణ జాగృతి ఆ ఖాళీని పూర్తి చేస్తుందని అన్నారు. ఒక ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించమని ఆమె కోరారు. ఎప్పుడైనా కొత్త రాజకీయ శక్తి వస్తున్నప్పుడు ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సహజమే అన్నారు. తాను బీఆర్ఎస్‌లో వాటాలు కుదరక బయటకు వచ్చానని కాంగ్రెస్ అంటోందని, తనతో కాంగ్రెస్ మాట్లాడుతోందని బీఆర్ఎస్ చెబుతోందని, కానీ ఆ వాదనల్లో వాస్తవం లేదని అన్నారు. తనకు దైవభీతి ఎక్కువ అని, లక్ష్మీనరసింహస్వామి మీద ప్రమాణం చేసి చెబుతున్నానని, తనది ఆస్తుల పంచాయితీ కాదని, రాజకీయ పంచాయితీ అని అన్నారు. తాను బీసీల గురించి, అవినీతి గురించి మాట్లాడానని గుర్తు చేశారు. మండలి ఛైర్మన్ తన రాజీనామాను ఆమోదిస్తే ప్రజల కోసం పూర్తిగా పోరాడతానని అన్నారు.

## సహకరించకపోతే టారిఫ్‌ల మోత..
# భారత్‌కు ట్రంప్ మరోసారి వార్నింగ్

ఢిల్లీ: భారత్‌తో వాణిజ్య సంబంధాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు విషయంలో సహకరించకపోతే, భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై టారిఫ్‌లు పెంచే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఓ బహిరంగ సభలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. "రష్యా చమురు విషయంలో భారత్ మాకు సహాయం చేయకపోతే, మేము వారిపై టారిఫ్‌లు పెంచగలం" అని ట్రంప్ అన్నట్లు రాయిటర్స్ తెలిపింది. ఇరు దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలతో ఈ అంశాన్ని ఆయన ముడిపెట్టారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో భారత్-రష్యా ఇంధన సంబంధాల చుట్టూ నెలకొన్న ఉద్రిక్తతలు మళ్లీ తెరపైకి వచ్చాయి. గతంలో కూడా రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ ప్రకటించారు. అయితే, ట్రంప్ వాదనలను భారత ప్రభుత్వం అప్పట్లోనే తోసిపుచ్చింది. ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య అలాంటి చర్చ ఏదీ జరగలేదని స్పష్టం చేసింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ ఇదే అంశాన్ని ప్రస్తావించడం గమనార్హం.

# పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌ను అరెస్ట్ చేయండి..

వెనిజువెలాలో నియంతృత్వానికి వ్యతిరేకంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్నే బలోచిస్థాన్ విషయంలోనూ అమలు చేయాలని బలోచ్ అమెరికన్ కాంగ్రెస్ (బీఏసీ) అధ్యక్షుడు డాక్టర్ తారా చంద్ కోరారు. వెనిజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో తరహాలోనే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ వ్యవహరిస్తున్నారని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మదురో తన దేశ సహజ వనరులను చైనాకు అప్పగించి దోపిడీకి ఎలా సహకరించారో, అదే విధంగా అసీమ్ మునీర్ బలోచిస్థాన్ లోని అపారమైన ఖనిజ సంపద, తీరప్రాంత వనరులను చైనాకు తాకట్టు పెడుతున్నారని తారా చంద్ ఆరోపించారు. మునీర్ ఒక 'డబుల్ ఏజెంట్'లా వ్యవహరిస్తూ, ఒకవైపు బలోచ్ వనరులను చైనాకు కట్టబెడుతూనే, మరోవైపు అమెరికాను తప్పుదారి పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. మదురోపై అమెరికా ఇటీవల జరిపిన మెరుపు దాడి తరహాలోనే, పాక్ ఆర్మీ చీఫ్‌ను కూడా అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాకిస్థాన్ మిలిటరీ కేవలం బలోచిస్థాన్‌లోనే కాకుండా సరిహద్దుల వెలుపల కూడా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తారా చంద్ విమర్శించారు. బలోచిస్థాన్‌లో ప్రతిరోజూ సామాన్యుల హత్యలు, అదృశ్యాలు కొనసాగుతున్నాయని, ఇవి మానవత్వానికే మాయని మచ్చ అని పేర్కొన్నారు. గతంలో ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చి కూడా అమెరికా నుంచి పాక్ నిధులు పొందిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వాషింగ్టన్ కేంద్రంగా పనిచేస్తున్న బలోచ్ అమెరికన్ కాంగ్రెస్, బలోచిస్థాన్ స్వయం ప్రతిపత్తి కోసం పోరాడుతోంది. దీని అధ్యక్షుడు డాక్టర్ తారా చంద్ గతంలో బలోచిస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం అమెరికాలో ప్రవాస జీవితం గడుపుతూ బలోచ్ ప్రజల హక్కుల కోసం అంతర్జాతీయ వేదికలపై గళమెత్తుతున్నారు.

# 10 లక్షల మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేయనున్న స్టాలిన్

ఢిల్లీ: తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభం కానుంది. 'ఉలగం ఉన్ కైగలిల్' (ప్రపంచం మీ చేతుల్లో) అనే పేరుతో చేపట్టిన ఈ పథకం తొలి దశను ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రారంభించనున్నారు. చెన్నై ట్రేడ్ సెంటర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొంటారు. సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులను డిజిటల్‌గా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం మొత్తం 20 లక్షల ల్యాప్‌టాప్‌లను రెండు దశల్లో పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి దశలో 10 లక్షల మంది విద్యార్థులకు వీటిని అందజేస్తారు. ప్రభుత్వ ఇంజనీరింగ్, మెడికల్, లా, అగ్రికల్చర్ కళాశాలలతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ల్యాప్‌టాప్‌లు డెల్, ఏసర్, హెచ్‌పీ వంటి అగ్రశ్రేణి బ్రాండ్లకు చెందినవి. ఇవి ఇంటెల్ ఐ3 ప్రాసెసర్, 8 జీబీ, ర్యామ్, 256 జీబీ, ఎస్ఎస్‌డీ స్టోరేజ్, విండోస్ 11, ఎంఎస్ ఆఫీస్ 365 వంటి ఆధునిక ఫీచర్లను కలిగి ఉన్నాయి. విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్, వెబ్ డిజైనింగ్ వంటి రంగాల్లో వారు రాణించేందుకు ఇవి దోహదపడతాయని ప్రభుత్వం పేర్కొంది. డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థుల సంక్షేమం కోసం ఇప్పటికే తమిళ పుదల్వన్, ఇన్నోవేటివ్ ఉమెన్, ఫస్ట్ జనరేషన్ గ్రాడ్యుయేట్ వంటి పలు పథకాలను అమలు చేస్తోంది. తాజాగా ల్యాప్‌టాప్‌ల పంపిణీ ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న డిజిటల్ వ్యత్యాసాన్ని తగ్గించి, సమ్మిళిత వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ప్రకృతి, పెద్దలను గౌరవించే పండుగే సంక్రాంతి

దిల్లీ: 'సంక్రాంతి అంటే కేవలం సెలవు దినంకాదు.. తరతరాలుగా కుటుంబసమేతంగా జరుపుకుంటూ వస్తున్న మహత్తర పర్వదినం. పాండిపంటలు, ప్రకృతి, పెద్దల పట్ల గౌరవాన్ని చాటుకొనే గొప్ప ఉత్సవం' అని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు అన్నారు. దిల్లీ విశ్వవిద్యాలయం తెలుగు విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'నగరజీవనం, చిన్న కుటుంబాల కారణంగా మనం పండగలను మరిచిపోవడం తగదు. గాలిపటాలు, ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల వంటి సంప్రదాయాలను వచ్చే తరాలకూ పరిచయం చేయాల్సిన బాధ్యత యువతపై ఉంది. దిల్లీలో చదువుకుంటున్న విద్యార్థులు తమ భాష, సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకుండా ఇంత పెద్దఎత్తున పండుగలు జరుపుకోవడం గర్వకారణం. బతుకమ్మ, సంక్రాంతి వేడుకలను ఏటా ఘనంగా నిర్వహిస్తున్న తెలుగు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు. తెలుగువారు ఎక్కడ ఉన్నా చక్కని ఆతిథ్యం ఇస్తూ తియ్యని మనసుతో అందరి మన్ననలూ పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో భోగాపురం విమానాశ్రయం తొలి పరీక్ష విజయవంతమైంది. త్వరలో వరంగల్ విమానాశ్రయ నిర్మాణపనులు కూడా ప్రారంభంకాబోతున్నాయి. ఇవన్నీ యువతకు మెరుగైన కనెక్టివిటీ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి' అని అన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా?.. అయితే ఈ పని చేయండి

హైదరాబాద్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సొంతూళ్లకు వెళ్లే నగరవాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ కీలక సూచనలు చేశారు. ఎక్కువ రోజులు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు, ప్రయాణానికి ముందే స్థానిక పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఓ పోస్ట్ చేసి ప్రజలను అప్రమత్తం చేశారు. పండుగ సెలవుల్లో చాలా కుటుంబాలు ఊళ్లకు వెళతాయని, ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉందని సీపీ హెచ్చరించారు. ప్రయాణానికి ముందే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లోగానీ, బీట్ ఆఫీసర్‌కు గానీ సమాచారం ఇస్తే.. పెట్రోలింగ్ సిబ్బంది ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను ఇంట్లో అస్సలు ఉంచవద్దని సజ్జనార్ సూచించారు. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమమని అన్నారు. ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని పేర్కొన్నారు. నేరాలు జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా, వాటిని ముందుగానే నివారించడం కూడా ఆధునిక పోలీసింగ్‌లో భాగమని ఆయన తెలిపారు. ఇళ్ల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. ఏదైనా అత్యవసరమైతే వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు.

# హరీశ్ రావుకు సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. హరీశ్, మాజీ డీసీపీ రాధాకిషన్ రావులపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రెండు స్పెషల్ లీవ్ పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో తెలంగాణ హైకోర్టు హరీశ్ రావు, రాధాకిషన్ రావులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేసిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. ఈ తీర్పుతో హరీశ్ రావు ఈ కేసు నుంచి ఊరటపొందినట్టయింది. బీఆర్ఎస్ నేతలు దీన్ని పెద్ద విజయంగా చూస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ కక్షతో కేసులు పెడుతోందని ఆరోపిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తీర్పుపై ఇంకా అధికారికంగా స్పందించలేదు.

## "పోలవరం-నల్లమల"ను అన్ని ఫోరమ్‌లలో
# వ్యతిరేకిస్తున్నాం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: పోలవరం-నల్లమల సాగర్‌ను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు చూపిస్తున్న లేఖకు దీనికి సంబంధం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోలవరం-నల్లమల.. ఇంటర్‌స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)కు లేఖ రాసినట్టు చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "మా అభిప్రాయంతో జీఆర్ఎంబీ కూడా సమర్థించింది. పోలవరం-నల్లమల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తోంది. సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వికి సూచించాం. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. రిట్ పిటిషన్‌లో కాదు, సూట్ పిటిషన్‌లో రావాలని మాకు సుప్రీంకోర్టు సూచించింది. వచ్చే విచారణకు నేను స్వయంగా హాజరవుతా. ఈ కేసులో స్టే ఇవ్వాలని కోర్టును కోరుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగింది. గతంలో ఆగి ఉండే భారాస ప్రభుత్వం ఎందుకు చెప్పలేదు? అతి తెలివితో భారాస తెలంగాణకు భారీ నష్టం చేసింది. పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం తెచ్చారు"అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# బోనకల్ గ్రామంలో పాడుపడ్డ బావుల పరిశీలన

## వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటాం

## బావుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతాం

### గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, కొండ



బోనకల్ :: (నేటి శుభోదయ): బోనకల్ గ్రామంలో వివిధ కాలనీల్లో పాడుపడి నిరుపయోగంగా మారిన బావులను గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడతామని అధికారులు సహకరించాలని వారు కోరారు. గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగాలంటే ప్రస్తుతం ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చాలా సంవత్సరాలుగా సంరక్షణ లేక పాడుపడ్డ బావుల్లో మట్టి, చెత్త పేరుకుపోయి నీరు వినియోగానికి అనర్హంగా మారిందని తెలిపారు. ఈ బావులను





శుభ్రపరిచి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి మళ్లీ ఉపయోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. అలాగే కొన్ని బావుల వద్ద భద్రతా చర్యలు లేక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బావుల చుట్టూ ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపడతామని, గ్రామంలోని ప్రతి నీటి వనరును సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అందే నిధులను సక్రమంగా వినియోగిస్తూ బావుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు కూడా నీటి వనరుల సంరక్షణలో భాగస్వాములై బావుల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. ఈ పరిశీలన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు. సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను గ్రామ ప్రజలు అభినందిస్తూ, తాగునీటి సమస్య పరిష్కారానికి ఇది మంచి ముందడుగని పేర్కొన్నారు.

# గ్రామంలో వివో కార్యాలయం ఏర్పాటు దిశగా కీలక అడుగు

## గ్రామ సమైక్య సిబ్బంది ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేపట్టిన

### సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ





బోనకల్ :: (నేటి శుభోదయ): బోనకల్ గ్రామంలో గ్రామ సమైక్య సంయుక్త ఆధ్వర్యంలో వివో నూతన కార్యాలయం ఏర్పాటు దిశగా కీలక ముందడుగు పడింది. ఈ మేరకు గ్రామ సమైక్య సిబ్బంది ద్వారా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ గ్రామంలో పర్యటించి గ్రామంలో గల వివిధ స్థలాలను సోమవారం పరిశీలించారు. కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థల విస్తీర్ణం, రహదారి సౌకర్యాలు, విద్యుత్, తాగునీటి వసతులు తదితర అంశాలపై వారు పరిశీలించారు. గ్రామంలో వివో కార్యాలయం ఏర్పాటైతే స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాథమిక పరిశీలన అనంతరం సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు వారు తెలిపారు. నివేదికకు ఆమోదం లభించిన అనంతరం కార్యాలయ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పరిణామం గ్రామాభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# సర్పంచులకు అండగా ఉంటా..

## కొత్తూరు మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రోళ్ల జగన్

### మండల సర్పంచ్ ల సమాఖ్య సమావేశంలో కమిటీ ఎన్నిక



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జనవరి 05 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీ సర్పంచులకు అన్ని విషయాలలో అండగా ఉండి గ్రామాల ప్రగతికి తన వంతు సహకారం అందిస్తానని కొత్తూరు మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రోళ్ల జగన్ అన్నారు. కొత్తూరు మండల సర్పంచ్ ల సర్వసభ్య సమావేశం ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా గు ఎం తాండాకు చెందిన పాత్లావత్ గోవింద్, కార్యదర్శిగా మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు, ఉప కార్యదర్శిగా కొడిచర్ల తండా సర్పంచ్ కొర్ర శాంతి, కోశాధికారిగా సిద్దాపూర్ సర్పంచ్ విస్లావత్ బాసు ఎన్నికయ్యారు. గౌరవ సభ్యులుగా ఎస్ బి పల్లి సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి, ఇనుమునర్వ సర్పంచ్ లలితా గోపాల్, కొడిచర్ల సర్పంచ్ నరసమ్మ, మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహా రెడ్డి, మల్లాపూర్ తాండ సర్పంచ్ మీనాక్ష దశరథ్, గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త తీగాపూర్ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎమ్మె సత్తయ్య, ప్రవీణ్ రెడ్డి, పాండు, ఎర్రోళ్ల యాదయ్య, విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సంక్షమంలో ముందడుగు

## మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి

### సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ తో కలిసి మామిడి

### శ్యాంసుందర్ రెడ్డి బోరు మోటార్ల ప్రారంభోత్సవం

### సర్పంచ్ జగన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పెంజర్ల గ్రామస్తులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 05: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో గ్రామంలో రెండు బోర్ మోటర్ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. సర్పంచ్ జగన్ కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేసవి నేపథ్యంలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యగా బోర్ మోటర్లు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల సెక్రటరీ గౌస్,ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేటి శుభోదయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

## చింతపట్ల గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్.

## ఉప సర్పంచ్ కాయితి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 5: యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో నేటి శుభోదయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో సర్పంచ్ తొట్ట రమేష్,ఉప సర్పంచ్ కాయితి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, వార్తాపత్రికలు ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తాయని కొనియాడారు. ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వాలకు తెలియజేస్తూ పత్రిక ధర్మాన్ని వార్త పత్రికలు నిర్వర్తించడం ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చింతపట్ల గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యల్ని గుర్తించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం దిశగా పనిచేస్తామని తెలిపారు. చింతపట్ల గ్రామ ప్రజలు ఏ సమస్య లేకుండా సంవత్సరం అంతా సుఖశాంతులతో జీవించాలని కోరారు. గతంలో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీలు రోడ్లకు ఇరువైపున ఇరుకుగా మారిన చెట్లపదలను గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు నెంబర్ కొంద్ర భాస్కర్, 10వ వార్డు నెంబర్ మస్కు శివలీల గణేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

## సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి. నాగేశ్వరరావు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 5: యాచారం మండల పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలల్లో 2026ఉ27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని శంషాబాద్ ప్రభుత్వ సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. నాగేశ్వరరావు తెలిపారు. శంషాబాద్ ప్రభుత్వ సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ, 5వ తరగతి నుంచి 9వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి ఈ నెల 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రంలతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఒక్కో పాఠశాలలో 80 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి. నాగేశ్వరరావు కోరారు.

# నందిగామ రాంరెడ్డి సేవలు మరువలేనివి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### జిల్లెల రాంరెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 05: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిగామ గ్రామానికి చెందిన జిల్లెల రాంరెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన లేని లోటు తీర్చలేనిదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లెల రాంరెడ్డి మృతి విషయం తెలుసుకుని ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన హైదరాబాద్లో ఉండగా ఈ సమాచారం తెలుసుకొని విచారణ వ్యక్తం చేశారు. హుందాగా వ్యవహరిస్తూనే అందరితో కలసి మెలసి ఉంటూ కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జిల్లెల రాంరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షంచారు

# సి సి రోడ్డు ప్రారంభించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 5:: ఇబ్రహీంపట్నం మండలంలో నేర్రపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మాల్ రెడ్డీ రంగారెడ్డి నిధులతో ఐదు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నెర్రపల్లి గ్రామ సీనియర్ నాయకులు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాల్ రెడ్డీ రంగారెడ్డి సహకారం తో నేర్రపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఓర్సు హేమలత ఉప్ప సర్పంచ్,వేణు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ్డు యాదగిరి రెడ్డి ,దుబ్బాక లింగం, తాళ్లకృష్ణ , ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నిమ్మల నాగరాజు, పచ్చల సైదులు, నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం, గుడ్డేటి అరుణ్, మేకల పద్మ, గొడ్డన్ల రేణుక ,బద్దుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌కు జాతీయ గుర్తింపు తెచ్చిన మార్షల్ ఆర్ట్స్ విజేతలు



షాద్ నగర్, నేటి శుభోదయ ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తాను నిరూపించారు. పటాన్‌చెరులోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో లక్ష్యం షూటోకాన్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో అనిల్ యాదవ్ నిర్వహించిన 4వ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్–2026లో అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. కోచ్ మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) శిక్షణలో క్రమశిక్షణ, కఠిన సాధనతో పోటీలను ఎదుర్కొని మెడల్స్ సాధించిన విద్యార్థులు షాద్‌నగర్ పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టారు. వారి విజయం యువతకు ప్రేరణగా నిలుస్తోంది. విద్యార్థుల ప్రతిభకు



కారణమైన కోచ్ మాస్టర్ అహ్మద్ ఖాన్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం అమర్ సింగ్ మాస్టర్, కేశవులు మాస్టర్ చేతుల మీదుగా జరిగింది. బాలరాజు మాస్టర్, శివ కృష్ణ మాస్టర్లు, క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ఒక్క క్షణకాలం పొరపాట్ల వల్ల జీవితాలు రోడ్డున పడతాయి..

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..

## షాద్ నగర్ లో రోడ్డు భద్రత వారోత్సవాలు..

## పాల్గొన్న పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్..

## ఆర్టిఏ వాసు ఆధ్వర్యంలో కార్యక్రమం..

## బస్సులు, లారీల డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 05: ఒక్క క్షణకాలం పొరపాట్ల వల్ల జీవితాలు రోడ్డున పడతాయి.. కుటుంబాలు దిక్కు లేకుండా పోతాయి.. అందుకే ఆలోచించండి.. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోండి.. అంటూ పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, ఆర్టిఏ వాసు డ్రైవర్లకు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని స్కూల్ మేనేజ్మెంట్, స్కూల్ బస్సుల డ్రైవర్లు, లారీ డ్రైవర్ లకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలను ఎలా జాగ్రత్తగా నడపాలి.. మేనేజ్మెంట్ల నిర్వహణ ఎలా ఉండాలి.. వాహనాలను కండిషన్లో ఎలా పెట్టుకోవాలి.. వాహనాలు నడిపేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ముఖ్యంగా విద్యార్థులతో వాహనాలు నడిపేటప్పుడు ఎలా వ్యవహరించాలి.. తదితర అంశాలను డ్రైవర్లకు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జీవితాలు నాశనం కాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు సూచించడం జరిగింది..

# ప్రభుత్వ భూమిని కాపాడండి మహాప్రభో...!

## వీర్లపల్లి గ్రామస్తుల ఆవేదన

### నందిగామ మండల తహసిల్దార్ కు వినతి

### మాజీ సర్పంచ్ జేకే నర్సింహులు తల్లి కావలి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులపై గ్రామస్తుల ఫిర్యాదు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 05 : షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల పరిధిలోగల వీర్లపల్లి గ్రామ శివారులోని 152, 153 సర్వే నెంబర్లలో మూడు ఎకరాల భూమిని ఇతరులు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని, ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని వారి నుండి భూమిని విడిపించాలని నందిగామ తహసిల్దార్ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన శేఖర్ గౌడ్ తదితర గ్రామస్తులు చేసిన ఫిర్యాదు వివరాల్లోకి వెళితే వీర్లపల్లి గ్రామ శివారులోని 152, 153 సర్వే నెంబర్లలో దాదాపు 150 ఎకరాలు ప్రభుత్వ భూమి గలదని ఇందులో గ్రామస్తులకు గతంలో లావాని పట్టా కింద కేవలం సాగు చేసుకునేటందుకు రైతులకు ప్రభుత్వం అప్పగించింది. అయితే 147, 150,151 సర్వే నెంబర్ లలో కావలి లక్ష్మమ్మ మరియు వారి కుటుంబ సభ్యులకు 7.18 ఎకరాల పొలం ఉండగా దీనికి ఆనుకుని ఉన్న ఇతరులకు చెందిన మూడు ఎకరాల భూమిని కబ్జా చేయడమే కాకుండా వారిని పొజిషన్ లోకి రాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మూడు ఎకరాల భూమిని కూడా దౌర్జన్యంగా కబ్జా చేసిన కావాలి లక్ష్మమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారి కబ్జా నుంచి ప్రభుత్వ భూమి అయినా మూడు ఎకరాలను విడిపించి పేదలకు న్యాయం చేయాలని మనవి చేశారు.

# వీధి దీపాలు, అండర్ డ్రైనేజ్ సమస్యలపై సర్పంచ్ ఆన్ ద స్పాట్ ఇన్‌స్పెక్షన్

## చెత్త, మురుగు కాలువలు, నిల్వ నీరూ సమస్యలపై వెంటనే ఆదేశాలు జారీ



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: సంగెం గ్రామంలోని 8, 9, 10 వార్డులలో నెలకొన్న పారిశుధ్యం, వీధి దీపాలు, అండర్ డ్రైనేజ్, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సమస్యలపై సర్పంచ్ వేణుగోపాల్ చారి స్పందించారు. గ్రామస్థులు మరియు వార్డు సభ్యులు ఈ సమస్యలను గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావడంతో, సర్పంచ్ గారు సంబంధిత వార్డు సభ్యులతో కలిసి ప్రతి వార్డులో పర్యటించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా చెత్త సేకరణలో ఉన్న లోపాలు, మురుగు కాలువల శుభ్రత, నిల్వ నీరు, దోమల పెరుగుదల వంటి అనేక సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా వీధి దీపాలు పనిచేయకపోవడం, అండర్ డ్రైనేజ్ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన గమనించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సమస్యలపై కూడా స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సమస్యలపై సర్పంచ్ వేణుగోపాల్ చారి వెంటనే స్పందించి, సంబంధిత అధికారులకు మరియు పారిశుధ్య సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. చెత్తను క్రమం తప్పకుండా సేకరించడంతో పాటు మురుగు కాలువల శుభ్రత పనులను వేగవంతం చేయాలని సూచించారు. నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్, ఉపసర్పంచ్ షకీల్ అహ్మద్, వార్డు సభ్యులు సయ్యద్ సలీమ్‌తో పాటు యువకులు పురుషోత్తం, భాస్కర్, శేఖర్, చెన్నయ్య, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చూపుతున్న చొరవను గ్రామస్థులు అభినందించారు.

# రోడ్డు వేశారు మట్టి కుప్ప మరిచారు..!!

## రోడ్డు మధ్యలోనే జ్యూస్ వ్యాపారం

### ఆదివారం వచ్చిందంటే చాలు.. అటువైపు దాటలేని పరిస్థితి

### పోచమ్మ( ( సత్యసాయి)కాలనీ వాసుల కష్టాలు

### రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 05 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోకొత్తూరు మున్సిపాలిటీలోని (పోచమ్మ( సత్యసాయి) కాలనీ వాసులకు వెళ్లే దారిలో రెండు నెలల క్రితం నూతనంగా సీసీ రోడ్డు ముగించిన తరువాత రోడ్డుపైనే మట్టి వదిలేయడంతో కాలనీ వాసుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆదివారం వచ్చిందంటే చాలు రోడ్డుకు అడ్డదిడ్డంగా వ్యాపారవేతలు నిలుస్తున్నారు. రోడ్డుపైనే చిరు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. బాబూలాల్ బంగారం షాప్ ఎదురుగా రోడ్డుకు అడ్డంగా జ్యూస్ బండి నిలపడంతో ప్రజలు ద్విచక్ర వాహనాలు ఎటువైపు వెళ్లాలో తోచని పరిస్థితిలో ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కాలనీవాసులు తెలిపారు.

# ప్రజా సంక్షమమే లక్ష్యంగా..
# కాంగ్రెస్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కు

ప్రజల కష్టాల్లో కాంగ్రెస్ తోడుగా



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.60,000 విలువైన చెక్కును వి.ఎనుముల మాధవ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పేదలు, ఆపన్నులకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు నరేష్, లచ్చిరాం, గుత్తి చంద్రయ్య, శేఖర్, నిరంజన్, శివయ్య, యాదయ్య, పంచాయతీ సెక్రటరీ అవినాష్, లాలమోని చంద్రయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అందరివాడు కు ఆత్మీయ సన్మానం

### ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం
### టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది. సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, ఃఅందరి వాడుః గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## కలెక్టర్, సీపీలను కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

### పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నూతన సంవత్సరం సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అదనపు కలెక్టర్ పి . శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు డిసిపి (అడ్మిన్) బి . రామానుజమ్ లను యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేరువేరుగా పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పరి పాలన వ్యవహారాలు, శాంతి భద్రతలు, ఇటీవల జిల్లాలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరు పై అభినందనలు తెలిపారు. జిల్లాలో





జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, జర్నలిస్టులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి



వేణుగోపాల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, మాధవరావు యెగినాటి , ఏలూరీ వేణుగోపాల్ రావు, గోసుల నాగేశ్వరరావు, గోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం నకు 25,000 విరాళం



నేటి శుభోదయ నంద్యాల: కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పెద్దపాడు రోడ్డులోని ఏ. పి.ఆదర్శ పాఠశాల పక్కన నిర్మాణం లో ఉన్న శ్రీ భీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం నిమిత్తం కర్నూలునగరం లోని ధనలక్ష్మ నగర్ లో ఉన్న వారి నివాసం లోసోమవారం (ఈరోజు) గణిత ఉపాధ్యాయులు డి. ఈశ్వరయ్య, వారి కుమారుడు బి. ఎస్. ఎన్. ఎల్ ఇంజనీర్ డి. వీరేంద్ర కుమార్ లు విరాళంగా కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.. రంగస్వామి,ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, కోశాధికారి. సి. నాగన్న సమక్షంలో అందజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సత్తుపల్లి పట్టణం కాకర్లపూడి సర్కిల్ దాటిన తర్వాత ఉన్న ఆర్ఆర్ చైన్ సెంటర్ వల్ల చుట్టుపక్కల నివసించే ప్రజలకు దుర్గంధంతో అనేక ఇబ్బందులు ఎదురవు తున్నాయని, అక్కడి నుంచి చైన్ సెంటర్ తరలించాలని కోరుతూ





దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధంసలాపురం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితులు రాంప్ 3 ఎంట్రీ, ఎగ్జిట్ దగ్గర ఉన్న ప్లాట్ లకు దారి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి ఎన్.హెచ్.ఏ.ఐ. కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సాధన సుబ్బమ్మ తన కుమారుడు మోసం చేసి చివరిగా మిగిలి ఉన్న 30 గుంటల భూమి బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, పొలం తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డి.ఎల్.ఎస్.సి. సెక్రటరీ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం



మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో పందుల బెడద తీవ్రంగా ఉందని, తగు చర్యలు తీసుకోవాలని శ్రీకృష్ణ నగర వాసులు దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం 16వ డివిజన్ కు చెందిన ఎం. నర్సింహా రెడ్డి ధంసలాపురం గ్రామం దగ్గర కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కనే ఉన్న తన పొలంలోకి వెళ్ళే దారి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల వివరాలను రెగ్యులర్ గా అప్ డేట్ చేయాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### సిబ్బంది హాజరు బయో మెట్రిక్ విధానంలో నమోదు చేయాలి
### ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షంచిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల వివరాలను రెగ్యులర్ గా అప్ డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో



సమీక్షంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు వివరాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్ణీత గూగుల్ షీట్ ప్రొఫార్మలో ప్రతి శుక్రవారం అప్ డేట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను జనవరి 9 వరకు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి దరఖాస్తును అటెండ్ చేయాలని, మన పరిధిలో లేని దరఖాస్తులను సంబంధిత కార్యాలయాలకు బదిలీ చేయాలని, నిబంధనల ప్రకారం చేయలేని దరఖాస్తులను కారణాలు తెలుపుతూ తిరస్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పెండింగ్ పెట్టవద్దని కలెక్టర్ అన్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ 31 పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు పంపే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో క్లియర్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ విధానంలో తప్పని సరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్ఎస్పీ క్వార్టర్స్ స్థితిగతులపై నివేదిక అందించాలని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైన్ తరలింపు కోసం డీడీ చెల్లించినా కూడా పనులు ప్రారంభం కావడం లేదని, విద్యుత్ శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని అన్నారు. చింతకానిలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు 3 ఎకరాల



స్థలం గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో(45) ఫిర్యాదులు

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి.
### సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

**(నేటి శుభోదయ):** సోమవారం జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (45) ఫిర్యాదులు అందాయి. ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతి పత్రాలు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్వీకరించారు.రాష్ట్ర స్థాయి ప్రజావాణి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి సోమవారం రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమానికి హాజరై జిల్లా స్థాయిలో ప్రజావాణి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం



జరుగుతుందని ప్రజావాణి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత శ్రద్ధ కనబరచాలని, వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



అధికారులకు సూచించారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు విని దరఖాస్తులు స్వీకరించే విధంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలిచేలా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని తెలిపారు. ఫిర్యాదులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. రెవెన్యూ శాఖ 19, ఇతర శాఖలు 26, మొత్తం 45 దరఖాస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా చూడాలని, యూరియా యాప్ లాంచ్ అయిన తరువాత యాప్ నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే ప్రతి హేబీటేషన్ లో పంచాయతీ సెక్రటరీ, జీపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్, ఏఈఓలకు యూరియా యాప్ నిర్వహణలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. రాబోయే పరీక్షలలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు వంద శాతం ఉత్తర్ణీత సాధించేల వారికి ప్రణాళికను సిద్ధం చేసి దాని ప్రకారం ప్రత్యేకమైన తరగతులను నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి మరింత శిక్షణ ఇవ్వాలని, అన్నారు. అండర్-15, అండర్-19 మహిళా చెస్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లలో గెలుపొందిన అత్తాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న జి.శివాంషికను కలెక్టర్ అభినందించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా



రెడ్డి ,జిల్లారెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో వాగ్దేవి పాఠశాల ప్రభంజనం

### రాష్ట్ర స్థాయికి విద్యార్థుల ఎంపిక!



యాడికి జనవరి 05 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఆదివారం ధర్మవరం పట్టణంలో ఘనంగా నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ - వేదిక్ మ్యాథమెటిక్స్ పోటీల్లో యాడికి మండల వాగ్దేవి పాఠశాల విద్యార్థులు సరికొత్త రికార్డు సృష్టించారు. తమ అద్భుతమైన ప్రతిభతో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకోవడమే కాకుండా,పాఠశాలకు చెందిన విజేతలందరూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రథమ బహుమతి విజేతలు జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన మేధావులు అవంతిక (జూనియర్ లెవెల్-1)గంగభవిష్య (జూనియర్ లెవెల్ఉ2)నందిత (సీనియర్ లెవెల్ఉ2)గిరిజ (వాల్యూమ్-1)మనోజ్ఞ (వాల్యూమ్-)నరేష్ (వాల్యూమ్-4)అక్షత (వాల్యూమ్-5) గట్టి పోటీని ఇచ్చి ద్వితీయ స్థానాన్ని సాధించిన వారు:వినియ (సీనియర్ లెవెల్-3)హిమశ్రీ (వాల్యూమ్ఉ1)నందిని (వాల్యూమ్-3)గౌతమ్ (వాల్యూమ్-4)హాసిని (విజువలైజేషన్ విభాగంలో ప్రత్యేక ప్రతిభ) గురువుల కృషి - పాఠశాల గర్వకారణం ఈ చారిత్రాత్మక విజయానికి మార్గదర్శనం చేసిన రాధ, వాగ్దేవి పాఠశాల హెడ్మాస్టర్ శివప్రసాద్ రెడ్డి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల కఠోర శ్రమ మరియు సరైన శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని, రాష్ట్ర స్థాయిలో కూడా మన విద్యార్థులు విజయం సాధించి జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షంచారు.పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విజేతలను అభినందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆశీర్వదించారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల కు డిగ్రీ అధ్యాపకులుగా పదోన్నతులపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### పదవీవిరమణ సమయజం దగ్గర పడడంతో అధ్యాపకుల్లో ఆందోళనలు

విజయవాడ, జనవరి 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులకు డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. గత 13 ఏళ్ల నుంచి పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు అధ్యాపకులు పదవి విరమణ సమయం దగ్గర పడుతుండడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పిహెచ్ డి, యుజిసి, నెట్, ఏ. పి. సెట్,తదితర ఉన్నత అర్హతలు కలిగిన జూనియర్ కళాశాల అధ్యాపకులను ఓవో 47 ద్వారా డిగ్రీ కళాశాలల్లో 75 శాతం కోటా కింద పదోన్నతులు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వవలసి ఉంది. ఇటీవల హైకోర్టు విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని రెగ్యులర్ అధ్యాపకులతో డిగ్రీ కళాశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో పదోన్నతులకు అనుమతించాలని ఇంటిరిమ్ ఆర్డర్ ఇచ్చింది. డిగ్రీ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులంతా పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని, ఉన్నత విద్యావంతులైన జూనియర్ కళాశాల అధ్యాపకులకు డిగ్రీ కళాశాలల్లో బోధించడానికి అవకాశం కల్పిస్తే, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. పదోన్నతులు ఇవ్వడం వల్ల రాష్ట్రప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదు. డిగ్రీ కళాశాలల్లో రెగ్యులర్ అధ్యాపకుల కొరత కూడా తీరుతుంది. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్లు దీనిపై దృష్టి సరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# క్రీడలు, క్రీడాకారుల అభ్యున్నతికి స్టేడియం కమిటీ కృషి అభినందనీయం

## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### స్టేడియం ప్రాంగణంలో 19 నుండి నిర్వహించే...
### జాతీయ బాలికల కబడ్డీ పోటీలను విజయవంతం చేద్దాం
### ఎన్. టి. ఆర్. స్టేడియం 2026 డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము



గుడివాడ, జనవరి 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తూ క్రీడల అభ్యున్నతికి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చేసిన కృషి అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో .2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరరావులు విలేకరులతో మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆసియాలకు అనుగుణంగా కొత్త సంవత్సరంలో, క్రీడారంగ అభ్యున్నతికి మరింత ముందుకు సాగుతామని అన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి, అనేక రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాజికహిత కార్యక్రమాలను కూడా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి సీనియర్ కోకో పోటీలను విజయవంతంగా నిర్వహించామని, ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జాతీయ బాలికల కబడ్డీ పోటీల విజయవంతానికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే రాము, యలవర్తి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటీ సభ్యులు గుండిమెడ రాఘవేంద్రరావు , వల్లభనేని ప్రసాద్, మున్నలూరి లక్ష్మణరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో వార్డులు పెంచాలి - ఎన్ సీ రాజమౌళి

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన తాజా మాజీ మున్సిపల్ పాలక వర్గం సభ్యులు



గజ్వేల్ నియోజకవర్గం 05 జనవరి 2026 : నేటి శుభోదయం : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్డుల పునర్విభజనలో భాగంగా మల్లన్న సాగర్ ముంపు ప్రాంతాలను కలుపుకొని వార్డులను 20 వార్డులులో ఓటర్లను పెంచుతూ మార్చడం వల్ల ప్రజలకు పాలనపరమైన ఇబ్బందులు వస్తాయని 20 వార్డులను 30 వార్డులుగా మార్చాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైఎస్ చైర్మన్ జఖియిద్దీన్ తాజా మాజీ కౌన్సిలర్స్, బలమణి, అత్తెల్లి శ్రీనివాస్,రహీం, బొగ్గుల చందు, కురాకుల శ్రీనివాస్, బి.ఆర్.ఎస్ నాయకులు మల్లేశం, కూరకుల సాయి తదితరులు పాల్గొన్నారు

# శ్రేష్ఠ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేదలుకు దుప్పట్లు పంపని




గజ్వేల్ నియోజకవర్గం 05 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో శ్రేష్ఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని నీరుపేదలకు దుప్పట్లు పంపిణి కార్యక్రానికి స్థానిక సర్పంచ్ పోసాన్ పల్లి రాజు హాజరై దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ శ్రేష్ఠ ఫౌండేషన్ వారి సేవలు మరువలేవి అని అన్నారు. ఈ చలి కాలం లో దుప్పట్లు ఇవ్వడం వల్ల పేదలకు చాలా మేలు జరుగుతుంది అన్నారు. శ్రేష్ఠ ఫౌండేషన్ భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమలు మరిన్ని కార్యక్రమలు మా గ్రామం లో చేయాలనీ కోరుతున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, గ్రామ కార్యదర్శి విక్రమ్,తలకొక్కుల శ్రీశైలం శ్రేష్ట ఫౌండేషన్ తిమ్మాపూర్ గ్లోబల్ గాస్పల్ చర్చ్ పాస్టర్స్ జి స్వామి యేసు రత్నం వార్డు మెంబెర్స్ కిష్టయ్య అనుజ సుదర్శన్ కవిత మహేష్ సత్యనారాయణ శ్రీకాంత్ సత్యానందం శేఖర్ నరేంద్ర మల్లేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన గోలి సంతోష్




గజ్వేల్ నియోజకవర్గం 05 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్డుల పునర్విభజనలో పూర్తి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో



శివాలయం కాలనీవాసులు పాత 17వ వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ మాట్లాడుతూ, గతంలో శివాలయం కాలనీ 17వ వార్డు రెండు వార్డులలో కలవడం వల్ల అభివృద్ధికి ఆమేడ దూరంలో ఉందని ఇప్పుడు అది కాస్త 6 వ వార్డ్, 13వ వార్డు, 17వ వార్డు అంటూ కాలనీ విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరిగిందని దయచేసి అధికారులు ఏదో ఒక వార్డులో శివాలయం కాలనీని ఏర్పాటు చేయాలని, వార్డుల పునర్విభజనలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వివిధ వార్డుల్లో కూడా సరియైన పద్ధతిలో విభజన జరగలేదని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్,బి ఆర్ ఎస్ నాయకులు గుంటుకు రాజు,నాయకులు పాత రాజు, మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మస్తాన్ వల్లీ, వెంకటేశ్వర్లు, నాగరాజు,రజనీకాంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# భోగాపురం' విమానాశ్రయం నిర్మాణం క్రెడిట్ అంతా సీఎం చంద్రబాబుదే

## రాష్ట్ర బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత

### ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్ పోర్టు ఎందుకన్న జగన్
### ఎయిర్ పోర్టు, రాయలసీమల ఎత్తిపోతలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా
### జగన్ కు మంత్రి సవిత సవాల్
### బీసీల సంక్షమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సవిత
### ఘనంగా బెస్త, షేక్ కార్పొరేషన్ల పాలకమండళ్ల ప్రమాణస్వీకారం



విజయవాడ, జనవరి 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం క్రెడిట్ మొత్తం సీఎం చంద్రబాబుదేనని, జగన్ ఫేక్ ప్రచారం మానుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత




స్పష్టంచేశారు. జగన్ కు దమ్ముంటే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపైనా, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. తన నీలి మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని, పద్ధతి మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని జగన్ మంత్రి సవిత హెచ్చరించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బెస్త కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ పాలక మండళ్ల ప్రమాణ స్వీకారలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, భోగాపురం విమానాశ్రయ నిర్మాణంలో కర్త, కర్మ, క్రియ అంతా టీడీపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబునేని తేల్చి చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది కూడా సీఎం చంద్రబాబేనన్నారు. శనివారం భోగాపురం ఎయిర్ పోర్టు విమానం ల్యాండ్ అయ్యిందని, ఉత్తరాంధ్ర ప్రజల్లో కళ్లల్లో ఆనందం వెల్లివిరిసిందని అన్నారు. మరో ఆరు నెలల్లో ఎయిర్ పోర్టు ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

### అసెంబ్లీకి రా చర్చిద్దాం...

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధంతా తన వల్లేనని జగన్ ఫేక్ ప్రచారాలు చేసుకుంటున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. ఎర్ర బస్ రాని భోగాపురంలో ఎయిర్ పోర్టు ఎందుకని విమర్శలు గుప్పించిన విషయం జగన్ కు గుర్తు లేదా..? అని ప్రశ్నించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి కారణం సీఎం చంద్రబాబేనంటూ జగన్ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆ ప్రాజెక్టు నిలిచిపోవడానికి జగన్ అసమర్థతే కారణమన్నారు. జగన్ కు దమ్ముంటే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపైనా, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని, సభలో తప్పెరిదో తేలుద్దామని మంత్రి సవిత సవాల్ విసిరారు.అయిదేళ్ల పాలనలో తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి జగన్ ప్రజలపై ఆర్థిక భారం మోపారన్నారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటి అమరావతిని పట్టించుకోవడం మానేశారని, పోలవరం ప్రాజెక్టును గాలి కొదిలేశారని మండిపడ్డారు. జగన్ కు చిత్తశుద్ధి ఉండి ఉంటే ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేవారన్నారు. జగన్ ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే ఇబ్బందులు తప్పవని మంత్రి సవిత హెచ్చరించారు.

### బీసీలకు వెన్నుదన్నుగా సీఎం చంద్రబాబు

బెస్త కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ పాలక మండళ్ల ప్రమాణస్వీకారాల సందర్భంగా చైర్మన్లు, డైరెక్టర్లతో మంత్రి సవిత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారిని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు జీవో నెం.217 రద్దు చేశామన్నారు. చేపల వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.10 వేల నుంచి 20 వేల పెంచామన్నారు. మత్స్యకారులకు డీజిల్ ను రూ.6 లకు అందజేస్తున్నామన్నారు. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందజేస్తున్నామన్నారు. త్వరలో అమలుచేయబోయే ఆదరణ 3.0



పథకంలో మత్స్యకారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామన్నారు. బీసీల ఆత్మ గౌరవానికి ప్రాధాన్యమిస్తూ, త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అంతకుముందు మంత్రి సవితను మత్స్యకార సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బి.శ్రీధర్, షేక్ కార్పొరేషన్ ముక్తాయర్ సహా పలు కార్పొరేషన్ల చైర్మన్లు పేరేపి ఈశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, సీహెచ్.పాపారావు, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్షత కౌల్దారుల1400 ఎకరాల సాగు భూమిని ఫ్యూచర్ సిటీలో కలపొద్దు

## వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి అంజయ్య.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 5: యాచారం మండల పరిధిలోని సింగారం తాటిపర్తి కుర్మిద్ద నందివనపర్థి గ్రామాల్లో తర తారలుగా సాగుచేస్తున్న రక్షత కౌదారుల1400 ఎకరాల భూమిని ఫ్యూచర్ సిటికి తీసుకోవాలనే యోచన విరమించుకోవాలి. సోమవారం కుర్మిద్ద గ్రామంలో రైతులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ 4గ్రామాల రైతుల భూములు ఫ్యూచర్ సిటికి తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు ఒక పత్రికల్లో వార్త వచ్చింది. స్వాతంత్ర్యం రాకముందు నుండి1400 ఎకరాల భూములను 4 గ్రామల రైతులు సాగు చేస్తు ఈ భూమినే నమ్ముకొని జీవిస్తున్నారు.భూచట్టం వచ్చిన తరువాత అప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం 1953లో కౌలు రైతులకు టెనెంటు సర్టిఫిట్ 37ఏ ఇచ్చినారు. 38 ఈ సర్టిఫిట్ ఇవ్వవలసి ఉండగా .భూ యజమానులు వారిని మోసం చేసినారు.కొంత మంది రైతులను రక్షత కౌలు దారులుగా గుర్తించి ప్రతి సంవత్సరం వారి దగ్గర శిస్తులు వసూలు చేసింది. అప్పటి నుండి 100 లాది కుటుంబాలు ఈ



భూమినే నమ్ముకుని 4 తారలుగా రైతులు సాగు చేస్తు జీవిస్తున్నారు రైతులు భావులు తవ్వినారు మొటలు కొట్టినారు.బోర్లు వేసినారు రైతుల పేర కరెంటు మంజూరు ఐంది. ఈ భూములు రైతులకు పట్టాలు చేయకుండా భూ యజమానులు దొంగ చాటుగా ఓంకరేశ్వర దేవాలయం పేర రాసి రైతులను నిలువునా ముంచినారు. ఈ భూములను వేలం పాటల ద్వారా ధనవంతులకు అమ్మాలని చాలాసార్లు ప్రయత్నం చేస్తే ఎర్రజండా రైతులకు అండగా ఉండి వేలం పాటలను ఆపింది.ఈ భూములు రైతులకు పట్టాలు చేయాలనీ అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుక పోయాము ఐన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించు కోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు న్యాయం చేస్తామని చెప్పి గెలిచారు కానీ రైతులకు ఇచ్చిన మాట తప్పి బిఆర్ఎస్ బాటలో ప్రభుత్వం నడుస్తుంది ఫార్మ సిటీ పేరుతో భూలు తీసుకున్నది చాలక ఫ్యూచర్ సీటి పేరుతో భూములు తీసుకొని 4 గ్రామాల రైతులను మోసం చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పునుకుంటుంది.ఈ ప్రాంత ప్రజల మీద మీకు ఎమన్నా గౌరవం ప్రేమ ఉంటే 1400 ఎకరాల భూములను ఫ్యూచర్ సిటికి తీసుకోవాలనే యోచన ప్రభుత్వం వెంటనే విరామించువాలి లేదంటే రైతుల పక్షన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాము అని ఏ చ్చారి స్తున్నాము ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ కుర్మి ద్ద శాఖ కార్యదర్శి వార్డు మెంబర్ ఎం సురేష్ భూ సాధన కమిటీ నాయకులు జె రములు బైకని శ్రీను పాల్గొన్నారు.

# ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం...

## తప్పు చేస్తే నిలదీసేది నికార్సైన కార్యకర్తనే

## నాడు పదేళ్లు నేడు రెండేళ్లలో ఏం చేయని దుద్దిళ్ల శ్రీధర్

## ఎప్పుడు పైసలే గెలుస్తాయంటే మనం పోటీ చేయడమెందుకు

## కమాన్‌పూర్‌లో నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాలి

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని / కమాన్పూర్, జనవరి-05 నేటి శుభోదయ: ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కార్యకర్తలంటే నాయకులు భయపడేవారని, కానీ ఈనాడు కార్యకర్తలే భయపడే స్థాయికి వచ్చిందని, గెలిచే వరకు మాత్రమే ఆదరించి ఆ తర్వాత మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. వంద మందిలో పదిమంది తప్పు చేసే వారు ఉంటారని, అలాంటి వారిని మిగిలిన తొంబై మంది కంట్రోల్ చేయాలే కానీ అలా జరుగడం లేదన్నారు. కానీ నిక్కాస్సైన కార్యకర్త మాత్రం మా నాయకుడు నిలబడాలే మా పార్టీ నిలబడాలని ప్రశ్నిస్తాడని ఆయన అన్నారు. అయితే మంథని నియోజకవర్గంలో మాత్రం ఏండ్ల తరబడి జెండా మోస్తూ పార్టీ కోసం పని చేస్తూ వెంట తిరిగే నాయకులకు పదవులు రావాలని దుద్దిళ్ల శ్రీధర్ కోరుకోడని అన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయిన తర్వాత మొదటి సారి మంథనిలో జరిగిన ర్యాలీలో మాట్లాడిన తీరు ఇందుకు నిదర్శనమన్నారు. ఈసారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కరే పోటీలో ఉండాలని, ప్రతి ఊరిలో తాము చెప్పిన వారినే గెలిపించుకోవాలని అన్నాడని, గతంలో గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ పడితే బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని, ఈసారి అలా జరుగకూడదంటూ చెప్పితే అందరూ సంతోషపడుతూ చప్పట్లు కొట్టారన్నారు. కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏ గ్రామాల్లోనైనా ఒక్కరినే నిలబెట్టారా అని ఆయన ప్రశ్నించారు. అంటే తమ వెంట తిరిగే నాయకులకు పదవి రావడం ఇష్టం లేదనేది తేటతెల్లమైందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ తన సొంత ఊరిలో ఏకగ్రీవం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పోటీ పడి లక్షల్లో ఖర్చు చేసి ఓడిపోయారని ఆయన వాపోయారు. అయితే ప్రతీ సారి పైసలు పెడితేనే గెలుస్తారని అనుకోవడం అవివేకమని, అలా అయితే ఇక మనలాంటోళ్లు పోటీ చేయడం ఎందుకనిప్రశ్నించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు వేయి ఇచ్చి పది నుంచి యాభై లక్షలు ఇచ్చి లీడర్లు కొన్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు ఐదు వేలు కూడా ఇచ్చే అవకాశం ఉందన్నారు. అధికారంలో లేనప్పుడే వంద కోట్లు పెట్టిన మంథని ఎమ్మెల్యే ఇప్పుడు హైదరాబాద్‌లో నాలుగు ఆఫీసులు పెట్టిదోపిడి చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో పైసలు గెలుస్తామని అనుకుంటే ఎమ్మెల్యేగా పోటీ చేయడం దేనికన్నారు. కమాన్‌పూర్ మండలం ఒకప్పుడు బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేదని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు కనిపించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే రెండేళ్ల కాలంలో మండలానికి ఏం అభివృద్ధి చేశారని ఆలోచన చేయాలన్నారు. 2009 నుంచి 2014 వరకు మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండి మండల అభివృద్ధికి తట్టెడు మట్టి పోయలేదన్నారు. కానీ తాను పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, ఆదివరహస్వామి దేవాలయాన్ని ఎండోమెంట్‌లో చేర్చడం మొదలు చుట్టూ రహదారి నిర్మాణం చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇక్కడి నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సమన్వయంతో కలిసి కట్టుగా మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన తాటికొండ శంకర్‌నే మళ్లీ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికైనా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో పైసలే పని చేస్తాయనే ఆలోచన చేయకుండా ప్రజల వెంట ఉండాలని, వారిలో మార్పు తీసుకురావాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## జాతీయ కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ




మంథని, జనవరి-05, నేటి శుభోదయ : జాతీయ కరాటే పోటీల్లో జపాన్ షిటోరియు సికో కాయి కరాటే మంథని విద్యార్థుల ప్రతిభ ఆదివారం హనుమకొండ జిల్లా పరకాలలోని మయూరి గార్డెన్ లో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటోరియు సికో కాయ్ కరాటే ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన మంథని మరియు దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సబ్ జూనియర్స్ మరియు క్యాడేట్స్ కథ మరియు కుమితే విభాగాలలో అత్యంత ప్రతిప కనపరిచి బంగారు పథకాలు తొమ్మిది మరియు వెండి పథకాలు 21 పథకాలు సాధించారు బంగారు పథకాలు సాధించిన వారు జోగుల అభిరామ్ మాచర్ల శివ వాసంశెట్టి ఉదయ్ కుమార్ ఎలివేణి నిషిత్ జడగాల మనస్వి శాన్వి అరణ్య సహస్ర అక్షత వెండి పతకాలు సాధించిన వారి వివరాలు...కేసరి సహస్ర అంజలి వైష్ణవి బి సహస్ర పథకాలు సాధించిన వారిని శిటోరియు షికో కాయి కరాటే కియో ఇండియా అధ్యక్షులు పి భరత్ శర్మ తెలంగాణ ప్రతినిధి పాలకుర్తి పాపయ్య కార్యనిర్వాహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య చీఫ్ ఆర్గనైజర్ మాడ సంపత్ తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్యాల రామస్వామి,కోశాధికారి మల్లికార్జున గౌడ్, దర్యా పూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కేసరి సంతోష్, శిక్షకులు జడగల శివాని ఇన్స్ట్రక్టర్స్ రామ్ శెట్టి జయకృష్ణ నాగెల్లి రాకేష్ కావేటి శివ గణేష్లు అభినందించారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరావు ప్రిన్సిపాల్ వాణి



(నేటి శుభోదయ): సంక్రాంతి సంబరాలలో భాగంగా ధనుర్మాసంలో ఈరోజు మంచి రోజు సందర్భంగా వాణి వివేకనంద విద్యాలయంలో బొమ్మల కొలువును ఘనంగా ఏర్పాటు చేశారు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అనేక రకాల బొమ్మలను తీసుకొని వచ్చి టీచర్స్ సహకారంతో



సరస్వతి అమ్మవారి దగ్గర అద్భుతమైన రీతిలో బొమ్మలను పెట్టడం జరిగింది ఈ సందర్భంగా



పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు మరియు వాణి మాట్లాడుతూ సంక్రాంతి పండగ విశిష్టతను తెలుపుతూ విద్యార్థులలో భక్తి భావాన్ని పెంపొందిస్తూ ఈ యొక్క బొమ్మల కొలువును ఏర్పాటు చేయడం జరిగిందని సరస్వతి అమ్మవారి ఆశీర్వాదాలతో విద్యార్థులందరికీ చదువుపై ఏకాగ్రత కలిగి ఉండాలని ఈ నూతన సంవత్సరంలో మా విద్యార్థులందరికీ మంచి జరగాలని వారు తెలియజేశారు అనంతరం విద్యార్థులందరినీ పూలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ ఆరో వార్డులో ఇంటింటికి గోడ గడియారాలుపంపిణీ



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ 06 వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సహకారంతో వార్డు నందు ప్రతి గడపకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ లగడపాటి ప్రభాకర్, ఆరవ వార్డు మాజీ కౌన్సిలర్ లగడపాటి లక్ష్మ రాజ్యం ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రజలకు అందించారుఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు డా. కాపా మురళీకృష్ణ వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ వీరంశెట్టి సీతారాములు శ్యాంబాబు యువ్వూరి రామకృష్ణ తోటకూర శ్రీకాంత్ (=జ) తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెల్జాల్, శ్రీ వేదాద్రి ఆలయ అభివృద్ధికి,సుంకిరెడ్డి 10 లక్షల విరాళం.

### ఆలయ కమిటీ సభ్యులకు మొదటగా రూ.5 లక్షల చెక్ అందజేత..



జనవరి 5 తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం పర్యటనలో బాగంగా వెల్జాల్ శ్రీ లక్ష్మ నృసింహ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించిన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,తదనంతరంస్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రకటించిన రూ.10 లక్షలలో భాగంగా,మొదటి విడతగా రూ.5 లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అధికారికంగా అందజేయడం జరిగింది, మిగతా 5 లక్షల రూపాయలను బ్రహ్మోత్సవాల సందర్భంగా అందిస్తామని



తెలిపారు,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ. ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,ఆలయాల అభివృద్ధి చేయడంమన అందరి బాధ్యత అని అన్నారు,ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక పెరిగి ప్రజల్లో భక్తి భావం పెరిగి,శాంతి సమతుల్యత వెల్లువిరుస్తాయని పేర్కొన్నారు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.ఇంత పెద్ద మొత్తంలో ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి శ్రీ నృసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని,భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేరళ వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిటిసి అంబాజీ,మాజీ ఉప సర్పంచ్ అజీజ్,స్థానిక నాయకులు బోయ నరసింహ,అంజయ్య గౌడ్,మల్లేష్, రాజు,రవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం, ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరం నాలుగవ రోజు

### ప్లాస్టిక్ వద్దు.... చేతి సంచులు ముద్దు..

### ప్లాస్టిక్ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం.




తిరుమలాయపాలెం జనవరి 5 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం గ్రామంలో ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్లాస్టిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం, భవిష్యత్తు కాపాడుకుందాం, ప్లాస్టిక్ వద్దు ప్రకృతి ముద్దు, నా చేతిలో సంచి ప్రకృతి భవిష్యత్తు , చెట్లు పెంచండి ఆరోగ్యంగా జీవించండి , ప్లాస్టిక్ కాదు జీవితం కావాలి , మీ వాహనంలో ఎల్లప్పుడూ రెండు క్లాత్ బ్యాగ్స్. స్టీల్ వాటర్ బాటిల్, గ్లాసులను తీస్కుళ్లండి, ప్లాస్టిక్ లేకుంటే కాలుష్యం ఉండదు, చెట్లు నాటుదాం ఆరోగ్యంగా ఉందాం అనే స్లోగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తిరుమలాయపాలెం లో శ్రమదానం నిర్వహించి హాస్పిటల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ



కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు , గ్రామ సర్పంచి సుజాత , ఉప సర్పంచ్ శ్రీనివాస్ ,వార్డు మెంబర్లు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్లు జి కనకలక్ష్మ సిబ్బంది, స్టైటరీ సుజాత పాల్గొన్నారు. సర్పంచ్ ధరావత్ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటు , సమాజం పట్ల మంచి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మా గ్రామంలో శీతాకాల శిబిరం నిర్వహించడం మాకు ఆనందంగా ఉందని విద్యార్థులు మంచి మార్కులతో పరీక్షలు పాస్ కావాలని కోరారు . ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామలాదేవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, సమాజం పట్ల సేవాభావం అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చెట్లను పెంచాలని పిలుపు ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి మాట్లాడుతూ , తల్లి గర్భంలో శిశువు 9 నెలలు మాత్రమే ప్రాణంతో ఉంటుందని , మనిషిని 90 సంవత్సరాలు ప్రాణంతో ఉంచేది చెట్లు ఇచ్చే ఆక్సిజన్ అని , కాబట్టి చెట్లను ప్రతి ఒక్కరు పెంచాలని, పచ్చని ప్రకృతి అందరికీ ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు . భోజనం కార్యక్రమం అనంతరం క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు . కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ కనక లక్ష్మ విద్యార్థులతో క్యాన్సర్ రాకుండా కుటుంబ పరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు . విద్యార్థులు పౌష్టికాహారం తీసుకొని మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్య విషయాలను తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో అవగాహన లేకుండా ఇచ్చే ఆహారపు అలవాట్లు చూడవద్దని, నిజంగా మీ శరీరం ఏం చెప్తుందో అది గమనించాలని తెలియజేశారు. ఫోన్ లో అనవసరమైన చెత్త విషయాలను చూడవద్దని వివరించారు. సెల్ ఫోన్ చూడడానికి కూడా కొంత చిన్న సమయం కేటాయించుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి శ్రీదేవి, మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు మీ పవర్ మర్చిపోవద్దు...

### రెండేళ్లయినా తట్టెడు మట్టిపోయని మంథని ఎమ్మెల్యే
### కార్మికుల సొమ్మును ఫుట్బాల్ ఆటకు పెట్టిన రేవంత్రెడ్డి
### వారం రోజుల్లో ప్యాకేజీ ఇప్పిస్తానన్న ఎమ్మెల్యేను ప్రశ్నించాలే
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/రామగిరి, జనవరి-05 నేటి శుభోదయ: ఏ పార్టీకైనా కార్యకర్తలే సుప్రీం అని, కార్యకర్తలు మీ పవర్ మర్చిపోవద్దని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం రామగిరి మండలం సెంటనరీకాలనీ సాయిరాం గార్డెన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడకు వెళ్లినా కోవర్టులు అన్యాయం చేస్తున్నారని,



వారిపై చర్యలు తీసుకోవాలంటున్నారని, కానీ అసలు చర్యలు తీసుకునేది కార్యకర్తలేనని ఆయన అన్నారు. ఎవరిని సస్పెండ్చేయాలన్నా కార్యకర్తలే చెప్పాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్యకర్తలు తమ పవర్ మర్చిపోతున్నారని, నికార్సైన కార్యకర్త ఉంటే నాయకుడు, పార్టీ, నాయకత్వం నిలబెట్టేందుకు పోరాడుతాడన్నారు. ప్రతి ఒక్కరిలో నిలదీసే, ప్రశ్నించే తత్వం వస్తే అసలు కోవర్టు అనే పదం ఉండదన్నారు. కాంగ్రెస్సోళ్లు పనిచేయరు చేసిన పనిని విమర్శిస్తుంటారని, కానీ వారిని నిలదీస్తే వెనుకడుగు వేస్తారన్నారు. మనం నిలదీస్తామనే భయం లేకనే మనపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయి రెండేళ్లు అయినా రామగిరి మండలంలో తట్టెడు మట్టిపోయలేదని, ఈ విషయంపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఎమ్మెల్యేగా పుట్ట మధు నాలుగేళ్లు పనిచేస్తే దుద్దిళ్ల కుటుంబం 40ఏండ్లుగా అధికారంలో ఉంటుంది కదా అభివృద్ధి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించేవారు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ రక్తాన్ని ధార పోసి సింగరేణి సంస్థ మనుగడకు పాటుపడుతున్న కార్మికుల సొమ్మును ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఫుట్ బాల్ ఆట కోసం కోట్లు వెచ్చించాడని ఆయన విమర్శించారు. ఈ ప్రాంతానికి, ఇక్కడ కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి, ఇక్కడ పాలకులు ఏమైనా చేశారా అనిప్రశ్నించారు. మాసారు 283ఇండ్లకు పైసలు ఇప్పిస్తడని గల్లలు ఎగిరేసిన లద్నాపూర్ నాయకులు ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లకు పైసలు ఇప్పించాడో చెప్పాలన్నారు. వారం రోజుల్లో ప్యాకేజీ ఇప్పిస్తానని మంథని ఎమ్మెల్యే మాట్లాడాడని అలాంటి మాటలు విని మోసపోయారని ఆయన వాపోయారు. అర్థం చేసుకోకపోవడం, అమాయకత్వంతో మనంఉంటే వాళ్లు రాజ్యాలు ఏలుతుండగా మనం బానిసలుగానే ఉంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాదేవ్పూర్లో సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరు పోటీ చేస్తే అందులో ఓడిపోయిన రెబల్ ఇంటికిపోయి మంథని ఎమ్మెల్యే పరామర్శించారని ఆయన అన్నారు. అయితే గెలిచిన నాయకుడు, ఓడిన నాయకుడు మాసారు దేవుడు అంటున్నారని ఆయన వాపోయారు. ఇప్పటి వరకు రామగిరి మండలంలో క్రమశిక్షణతో పార్టీని నడిపిస్తున్నారని, రాబోయే రోజుల్లో సైతం కలిసికట్టుగా సమిష్టితో ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మేడారం మహా జాతరకు మంత్రులకు ఆహ్వాన పత్రిక అందజేసిన పూజరులు



మంథని /హైదరాబాద్, జనవరి-05, నేటిశుభోదయ: ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న సమ్మక్క, సారలమ్మ మహాజాతరకు కుటుంబ సభ్యుల తో కలిసి హాజరు కావాల్సిందిగా మంత్రి సీతక్క,వనదేవతల పూజారులు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్లను ఆహ్వానించారు. మంత్రులకు అమ్మ వార్ల జాతర ఆహ్వాన పత్రిక, బంగారం ప్రసాదాన్ని అందజేసారు. మంత్రి సీతక్కతో పాటు వన దేవతల పూజారులు కాక వెంకటేశ్వర్లు, సిద్దబోయిన జగ్గారావు, కాక సమ్మయ్యలు కూడా మంత్రులను అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి ఆహ్వానించారు.

## దమ్మాయిగూడెంలో అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ



### గ్రామ సర్పంచ్ వీరదాసు వినోద్

తిరుమలాయపాలెం జనవరి 5 (నేటి శుభోదయ):: తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి వీరాదాసు వినోద ఆధ్వర్యంలో చేపట్టగా, చిన్నారులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి వీరాదాసు వినోద మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారలకు పోషణతో పాటు విద్యాభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల సమగ్ర అభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉన్నం రాజశేఖర్, ఐ సీ డీ ఎస్ సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడీ టీచర్లు, ఎం నాగేంద్ర,. నాగమణి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## జిల్లా క్రీడాకారుడు ఎం. జేశ్వంత్ రెడ్డి సీనియర్ నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

### క్రీడల్లో ఎదగడానికి ఆర్థికం అడ్డు కాదు.
### అభినందించిన కాశీం బౌలి గ్రామ సర్పంచ్ మాడి రాజేందర్ రెడ్డి

చేవేళ్ల నేటి శుభోదయ జనవరి 05 : రంగారెడ్డి జిల్లాకు మొయినాబాద్ మండలం కాశీంబౌలి గ్రామనికి చెందిన క్రీడాకారుడు ఎం. జేశ్వంత్ రెడ్డి తండ్రి రాజేందర్ రెడ్డి పట్టు వదలని విక్రమార్కుడిగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, వారణాసి నగరంలో జనవరి 4 నుండి 10 వరకు నిర్వహించబడనున్న సీనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్షిప్కు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు ఎం. జేశ్వంత్ రెడ్డి ఒక అత్యంత ప్రతిభావంతమైన, క్రమశిక్షణ కలిగిన వాలీబాల్ క్రీడాకారుడు. ప్రస్తుతం ఆయన స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఎస్ఎటిజి/ఎస్ ఏ టి ఎస్ ) లో క్రమం తప్పకుండా శిక్షణ పొందుతూ, భువనేశ్వర్లోని కెఐఐటి యూనివర్సిటీ తరఫున యూనివర్సిటీ స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్నారు తను ఇప్పటివరకు జాతీయ, రాష్ట్ర యూనివర్సిటీ స్థాయి పోటీలలో జూనియర్ స్టేట్ వాలీబాల్ మీట్ 2022, భద్రాచలం 3వ స్థానం జూనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్షిప్ ఉ 2022, జమ్మూ-కాశ్మీర్ 5వ స్థానం ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ



గేమ్ జనవరి 2025, కేరళ5వ స్థానం ఖేలో ఇండియా బీచ్ వాలీబాల్ గేమ్స్ మే 2025, డియూ క్వార్టర్ ఫైనల్స్ వరకు సీనియర్ ఇంటర్ జిల్లా వాలీబాల్ ఛాంపియన్షిప్ 2025, రంగారెడ్డి జిల్లా తరఫున 1వ స్థానం

**ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ - డిసెంబర్ 2025, రాజస్థాన్ ఈస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ ఛాంపియన్షిప్ 2025, బిహార్ 1వ స్థానం**

ఇదే కాకుండా, వచ్చే నెల రాజస్థాన్ రాష్ట్రంలో నిర్వహించబడనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్లో కూడా ఆయన పాల్గొననున్నాడు. ఎం. జేశ్వంత్ రెడ్డి తండ్రి రాజేందర్ రెడ్డి పేద కుటుంబ నేపథ్యం నుండి వచ్చినవాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉన్నప్పటికీ, కష్టపడుతూ అంకితభావంతో శిక్షణ పొందడం ద్వారా ఈ స్థాయికి చేరుకున్నాడు. అందువల్ల, రాబోయే జాతీయ మరియు యూనివర్సిటీ స్థాయి పోటీలలో మరింత గొప్ప విజయాలు సాధించి, రాష్ట్రం మరియు దేశానికి గర్వకారణంగా నిలవడానికి అవసరమైన మద్దతు మరియు ప్రోత్సాహం అందిస్తామని ఇలాంటి వారు గ్రామాన్ని రాష్ట్రాన్ని దేశాన్ని పేర్ని నిలబెట్టాలని కాశీం బౌలి గ్రామ సర్పంచ్ రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు

# కూనవరం పోలవరం అర్హులైన నిర్వాసితులకు తాడువాయిల ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి...

### సిపిఎం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు..



కూనవరం :- జనవరి5:( నేటి శుభోదయం) రంపచోడవరం పోలవరం జిల్లా కూనవరం మండలం కూనవరం గ్రామంలో సిపిఎం పట్టణ శాఖ సమావేశం నోముల సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి కొండఈశ్వర్లు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులైన కూనవరం టేకులబోరు పంచాయితీ ప్రజల ప్రభుత్వ సూచన మేరకు తాడువాయి గ్రామంలో ఇంటి స్థలాల కేటాయింపును అంగీకరించడం జరిగినదని అంగీకారం తెలిపిన వారికి అట్టి భూములను లేఔట్ చేసి పంపిణీ చేయాలని మౌలిక వసతులు కల్పించాలని త్వరత గతిన నిర్వాసితులకు అందించాలని ఇట్టి విషయమై అధికారులను కలుస్తామని ఈనెల ఏడవ తారీఖున అమరజీవి కామ్రేడ్ కర్నేటి సుబ్బారావు గారి వర్ధంతి జయప్రదం చేయాలని అన్నారు ఈ సమావేశంలో తెలగాని నాగరాజు. గడ్డిపాటి షణ్ముఖరావు. తాళ్లూరి శ్రీనివాసరావు. కొండ నాగమణి. తదితరులు పాల్గొన్నారు

# వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్ విష్ణు భగవాన్





యాడికి జనవరి 05 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: 3వ ప్రపంచ తెలుగు మహాసభల నందు చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే శాతవాహన, ఇక్ష్వాక, విష్ణుకుండినుల, విజయనగర సామ్రాజ్య కాలానికి చెందిన పురాతన నాణములు వివిధ రాజ్యాల కు చెందిన పురాతన నాణేములను ప్రదర్శన చేసినందుకు గాను సభా వేదికపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా సభా వేదికపై సన్మాన కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని కానిస్టేబుల్ విష్ణు భగవాన్ తెలియజేశారు. రాయలసీమ నాణేముల సేకరణ సంఘం నందు ప్రస్తుతం కార్యదర్శిగా ఉంటూ సొసైటీ నవంతు సహాకారాన్ని అందిస్తూ చారిత్రక సంరక్షణ నాకు వీలైనంతగా కాపాడుకుంటూ భారతీయ చారిత్రక ఆధారాలను పరిరక్షిస్తూ పోలీస్ ఉద్యోగం చేసుకుంటూ ప్రవృత్తి చేత నాకు ఇష్టమైన పురాతన నాణేముల సేకరణదారావుగా 23 సంవత్సరాల నుండి చేస్తున్నానని నన్ను ప్రశంసిస్తూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభినందించడం జరిగింది.

# బోయినిపేట ఓటర్ జాబితాను సవరించాలని కమిషనర్ కు వినతి పత్రం

### బోయినిపేట 6 వ వార్డ్ ప్రజలు



మంథని, జనవరి-05, నేటిశుభోదయ: మంథని మున్సిపల్ ఓటరు జాబితాపై బోయినిపేట ప్రజలు మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు వినతి పత్రం ఇచ్చినారు.బోయినిపేట 6వ వార్డులో ఉన్న ఓటర్లను (దాదాపు 146 ఓటర్లను) మంథని మున్సిపాలిటీకి 4 కిలో మీటర్ల దూరంలో ఉన్న శ్రీరామ్ నగర్ వార్డు 5వ వార్డులో కలిపినారు. బోయినిపేట ఒకే వీధిలో ఉన్న ఓటర్లను 6వ వార్డులో, 5వ వార్డులో ఓటర్లను విభజించి, బొక్కలవాగు అవతల ఉన్న శ్రీరామ్ నగర్ కలిపినారు. దీనివల్ల మేము అభివృద్ధికి చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఇప్పటికి మా బోయినిపేట వార్డులో చాల ఇబ్బందులు ఉన్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రెండు వార్డులుగా విభజించినారు. మున్సిపాలిటీ పరిధిలోని 5వ , 6వ వార్డులో ఉన్న ఓటరు జాబితాలో మరణించిన వృద్ధుల పేర్లు, వివాహం అయిన మహిళ ఓటర్లను, వార్డులో నివాసం లేని వారి పేర్లను జాబితా నుండి తొలగించకుండా తప్పుతడకలతో ఓటరు జాబితాను ప్రకటించారని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంట సత్యం, మిర్యాల శ్రావణ్, పర్వతేన సంతోష్, పర్వతేన శ్రీకాంత్, వోల్లాల వంశీ, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పాలిట శాపంగా మారిన అధికార, ప్రతిపక్ష పార్టీలు



గజ్వేల్ నియోజకవర్గం 05 జనవరి 2026 : నేటి శుభోదయం: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మల్లన్నసాగర్ ముంపు గ్రామాలను విలీనం చేస్తూ ప్రభుత్వ నిర్ణయం తదనంతరం జరుగుతున్న



ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్ లో అన్ని పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై వారి వారి సలహాలు సూచనలు మున్సిపల్ కమిషనర్ దృష్టిలో ఉంచుతూ బిజెపి పక్షాన వార్డులు పెంచాలని వినతి పత్రం కమిషనర్ కు అందజేసిన బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని 20 వార్డులను యధావిధిగా ఆర్అండ్ఆర్ కాలనీతో కలుపుకొని ప్రకటించడం దురదృష్టకరమని దానివల్ల పాలనాపరమైనటువంటి ఇబ్బందులు తలెత్తడమేకాక అనేక ఇతర సమస్యలు కూడా వస్తాయని, పట్టణంలో ఇంకా 20 వార్డులను పెంచాలని కోరారు. మల్లన్న సాగర్ భూనిర్వాసితులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఓటర్లగానే చూస్తున్నదని, వారికి ఇవ్వవలసిన ప్యాకేజీలు ఇప్పటికీ మౌలిక వసతులు సైతం కల్పించకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంత్రి కూడా ఇక్కడి సమస్యలపై ఏటువంటి చర్యలు చేపట్టకపోగా మొద్దునిద్ర వహిస్తున్నారని విమర్శించారు. కావున వెంటనే సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికై కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మదురురి నరసింహ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి కాశమైన సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కి ఘన సన్మానం చేసిన

### డి ఎస్ ఆర్ ప్రసాద్, లీల ప్రసాద్ లు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అడుసుమిల్లి శ్రీనివాస రావు ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్



చైర్మన్ డి ఎస్ ఆర్_ ప్రసాద్, లీల ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్_ ప్రసాద్ మరియు మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్_ ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్_ చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో రామ ప్రభు అద్వర్యంలో ముగ్గుల పోటీలు బహుమతుల ప్రదానం..



నేటి శుభోదయ: మియాపూర్ డివిజన్ పరిధి లోని స్టాలిన్ నగర్ కాలనీలో అట్టేపల్లి రామ ప్రభు (ఛైర్మన్ ఆఫ్ అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా గ్రైండర్, రెండవ బహుమతి రైస్ కుక్కర్, మూడవ బహుమతి డిన్నర్ సెట్, నగదు బహుకరణ. పోటిలో పాల్గొనిన ఆడబిడ్డలందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టాలిన్ నగర్ ఎల్లమ్మ పోచమ్మ ఆలయకమిటీ సభ్యులు భాగ్యమ్మ, విజయ, లతా కాలనీ ఆడబిడ్డల కాలనీ సభ్యులు రాజు, శ్రీను, సంతోష్, సాయిగౌడ్, ప్రసాద్ ఏఆర్ పి టీమ్‌సభ్యులు వినీత్,సాయితేజ, అజయ్,సతీష్, కిరణ్, హరినాథ్,సోమేశ్వర్, శివయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి ఎంక్లేవ్ లో..**

నూతన సంవత్సర ఆరంభం, సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా ప్రగతి ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అట్టేపల్లి రామ ప్రభు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి తదనంతరం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా గ్రైండర్ రెండో బహుమతిగా రైస్ కుక్కర్ మూడో బహుమతిగా డిన్నర్ సెట్ బహుకరించారు. కార్యక్రమంలో పాల్గొనిన ఆడబిడ్డలందరికీ బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, పిల్లలు కాలనీ పెద్దలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగాప్రముఖ నాయకులు మువ్వ సత్యనారాయణ, సమ్మెట ప్రసాద్ ,డి ఎస్ ఆర్_ ప్రసాద్, అన్వర్ షరీఫ్ ,అట్టేపల్లి పురుషోత్తం ,లీలా ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు దయాకర్ ఖాజా, స్వామి , వినీత్ చంద్రహాస్, సుమన్,రాములు,వాణి, ప్రసాద్ రామ ప్రభు టీమ్ సభ్యులు సాయితేజ,కిరణ్, అజయ్ సతీష్, వీర రమేష్,యాకయ్య,నగేష్, శ్రవణ్, సోమేశ్వర్,ప్రవీణ్, ప్రశాంత్, హరినాథ్,సతీష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మంగళారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేత

### చదువు ఉంటేనే సమాజంలో విలువతో జీవించగలం.....

### మొయినాబాద్ మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ పార్టీ జగన్మోహన్ రెడ్డి



చేవెళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 05: మొయినాబాద్ మున్సిపాలిటీ పెద్ద మంగళారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు త్వరలో జరగబోవు బోర్డ్ ఎగ్జాం కు విద్యార్థులు ప్రిపరేషన్ కోసం ఆల్ ఇన్ వన్ సోమవారం నాడు పెద్ద మంగళారం గ్రామానికి చెందిన మొయినాబాద్ మండల పిఎసిఎస్ మాజీ



చైర్మన్ పార్టీ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ఉంటేనే భవిష్యత్తులో ఆత్మగౌరవంతో బతకవచ్చని విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని తల్లిదండ్రుల, గురువుల, పేరును నిలబెట్టాలని విద్యార్థులకు సూచనప్రాయంగా తెలియజేశారు పెద్ద మంగళ గ్రామ స్కూలుకు ఒక చరిత్ర ఉందని అలాంటి స్కూల్ కు నేను ఇలాంటి సేవ చేయడం నేను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రఘునాథ్, యం వెంకట్ రెడ్డి, ప్రభాకర్ మంజుల తదితరులు పాల్గొన్నారు,

# మంచాలలో మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవం

### మంచాల గ్రామపంచాయతీ వార్డుసభ్యులు గ్రామపెద్దలు.




ఇబ్రహింపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 5: మంచాల మండలం మంచాల గ్రామంలో మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవం ఈ సందర్భంగా మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ యజమాని మాట్లాడుతూ అన్ని రకాల మెడి సిన్స్ పై డిస్కౌంట్ ఉంటుంది అన్నారు అన్ని రకాల మెడిసిన్స్ మా మెడి కల్ స్టోర్లో లభిస్తాయి అన్నారు మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవంలోపాల్గొన్న గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్యార జంగయ్య మల్గా శ్రీశైలం పుడుతల సాలయ్య ఎరుకొండ మహేష్ అశ్వాల మాధవి బాలరాజు గ్రామ పెద్దలు గ్యార జగన్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయ కుమార్ కామారెడ్డి జనవరి 05 నేటి శుభోదయ: సోమవారం కామారెడ్డి జిల్లా దేవునిపల్లికి చెందిన 34వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు లధురి శ్రీనివాస్ యాదవ్,లధురి రామ్ యాదవ్,లధురి నాగార్జున యాదవ్ లు బిఆర్ఎస్ పార్టీ ప్రాధమిక సభ్యత్వనికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వనిత రవి,వైస్ ఎంపీపీ నరేష్,వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్‌ను సర్కిల్‌గా ప్రకటించాలి.....

### మల్కాజ్‌గిరి జోన్‌లో కేంద్రంగా ఉన్న జవహర్‌నగర్‌లోనే సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి: బి జె పి నాయకులు రంగుల శంకర్



నేరేడ్ మెట్,జవహర్‌నగర్ జనవరి 5: **(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి జోన్ పరిధిలో జవహర్‌నగర్‌ను ప్రత్యేక సర్కిల్‌గా ఏర్పాటు చేసి, సర్కిల్ కార్యాలయాన్ని జవహర్‌నగర్‌లోనే నెలకొల్పాలని స్థానిక నాయకులు, సంఘాల ప్రతినిధులు,బి జెపి నాయకులు రంగుల శంకర్ నేత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్‌నగర్‌ను చంద్రపురి కాలనీ డివిజన్, జవహర్ డివిజన్‌గా విభజించి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కలపడం స్వాగతించదగ్గ పరిణామమేనని అన్నారు. అయితే, జవహర్‌నగర్‌కు సర్కిల్ కార్యాలయం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జననఉమరణ ధ్రువపత్రాలు, ఇంటిపన్ను పేరు మార్పిడి, దుకాణాల అనుమతులు వంటి మౌలిక పనుల కోసం ప్రజలు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోని కీసర సర్కిల్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. సుమారు మూడు లక్షల జనాభా కలిగిన జవహర్‌నగర్ ప్రాంతంలోనే ఎక్కువ సమస్యలు, అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయని పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి జోన్‌లోని కీసర, చంద్రపురి కాలనీ, జవహర్‌నగర్, యాప్రాల్, దమ్మాయిగూడ, షామీర్‌పేట డివిజన్లకు జవహర్‌నగర్ కేంద్రంగా ఉందని గుర్తు చేశారు. అన్ని డివిజన్లకు అనుకూలమైన కేంద్ర ప్రాంతం, అత్యధిక జనాభా కలిగిన ప్రాంతం జవహర్‌నగర్ కావడంతో ఇక్కడే సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను సాధించే వరకు జవహర్‌నగర్‌లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఏకమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని రంగుల శంకర్ పిలుపునిచ్చారు. జవహర్‌నగర్‌ను అధికారికంగా సర్కిల్‌గా ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వడం చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### పెన్షన్ పెంచుతామని 65 లక్షల మందిని మోసం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 05 నేటి శుభోదయ: పెన్షన్ దారులకు తమకు వచ్చే పెన్షన్ను అదనంగా పెంచుతామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ అందించలేని నిస్సాహయ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోగా ఆసరా పెన్షన్ దారులకు కూడా పెన్షన్ ఇవ్వక సుమారు 25 లక్షల మంది ఆసరా పెన్షన్ దారులు తమ కండ్లలో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది పెన్షన్ దారులు ఉండగా వారికి అసలు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంచుతుందా లేదా అనే అనుమానం ప్రభుత్వంపై ప్రజలకు కలుగుతుందని వారు అన్నారు.బీడీ కార్మికులు,వృద్ధాప్య పింఛన్దారులు,వికలాంగ పింఛన్దారులు కాంగ్రెస్ అధికార పార్టీ పెన్షన్లను ఎప్పుడు పెంచుతుందోనని ఒక నిజామాబాద్ జిల్లా ప్రజలే కాకుండా,రాష్ట్రవ్యాప్తంగా పింఛన్దారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని వీలైనంత త్వరగా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ దారులకు తమ పెన్షన్ను పెంచి ఆదుకోవాలని అసెంబ్లీ సభాముఖంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త సభా దృష్టికి తీసుకువచ్చారు.

# డిప్యూటీ ఎంపిడివో గా పదోన్నతి పొందిన పల్నాటి శ్రీరాములు కి ఘన సత్కారం



బాపట్ల నేటి శుభోదయ జనవరి 5: బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ డిప్యూటీ ఎంపిడివో గా పదోన్నతి పొంది బాపట్ల మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి గా నియమితులైన పల్నాటి శ్రీరాములు ని సోమవారం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ లోని నందిరాజుతోట స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఈస్ట్ బాపట్ల పంచాయతీ లో సొంత ఆదాయ వనరులు పెంపుదలకు కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షమ పథకాలు అమలు చేయడంలో నిజాయితీ గా, అంకిత భావంతో పని చేసిన పల్నాటి శ్రీరాములు అభినందనీయుడని చెప్పారు. నందిరాజుతోట,హైదర్ పేట నందు



ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిరంతరం పర్యవేక్షించడం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఘన,ద్రవ వ్యర్థాల తొలగింపు,వర్మీ కంపోస్టు తయారీ, ఇంటి పన్నులు నూరుశాతం వసూలు , రోడ్ల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం తదితర గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో శ్రీరాములు చురుకైన పాత్ర పోషించారని జయప్రకాష్ నారాయణ కొనియాడారు. డ్వామా ఎపిడి శివన్నారాయణ మాట్లాడుతూ సామాజిక స్పృహ కల్గిన వ్యక్తి గా, అంబేద్కర్ మార్గంలో నడుస్తూ గ్రామ స్థాయిలో నిరుపేదలకు చిరస్మరణీయమైన సేవలు అందించిన ఘనత శ్రీరాములు కి దక్కుతుందని అన్నారు. యంపిడీవో బాబురావు మాట్లాడుతూ అన్ని రకాల ప్రభుత్వ సర్వేలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు, గ్రామ సచివాలయం లో ఆధార్ సేవలుతో పాటు గ్రామ ప్రజలు తో ప్రేమాస్పదంగా మెలుగుతూ అందరి ఆదరాభిమానాలను శ్రీరాములు చూరగొన్నారని, ఇప్పుడు స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపిడివో గా తన సేవలను మరింత విస్తృతంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామ సచివాలయం ఉద్యోగులు, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది శ్రీరాములు కి నూతన వస్త్రాలు బహూకరించి శాలువా, పూలమాలలు,పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి వి. శీనయ్య,సంగం డెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు, తెలుగు దేశం పార్టీ బాపట్ల మండల ప్రధాన కార్యదర్శి కందుల బాలకోటేశ్వరరావు, జర్నలిస్టు సముద్రం శ్రీనివాస్,అద్దంకి శ్రీనివాసరావు,బొలగాని శ్రీనివాసులు ,చలమయ్య, కరి మీరయ్య,నక్కా జయశీలరావు,పీటా రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జి,సీ.పీ లను కలిసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 05 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరతలక్ష్మని,పోలీస్



కమిషనర్ సాయి చైతన్యలను మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు.జిల్లా స్థితిగతులపై,న్యాయ సేవాధికారసంస్థఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల పై వారు కొద్దిసేపు చర్చించారు.అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీ.పీని కలిసి పూల బొకే అందించారు.

# గోకవరంలో గ్రామసభ





నేటిశుభోదయ-గోకవరం. : గోకవరం మండల కేంద్రమైన గోకవరంగ్రామపంచాయతీ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గర్ అజీవిక మిషన్ కార్యక్రమం ఉద్దేశించి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం జిల్లా డీఈవో, డిడబ్ల్యూఎంఏ. కే. రత్నకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ గర్ అజీవిక మిషన్ గ్రామీణ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలను వాటి వివరములు గురించి తెలిపారు. రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలలో 2026 జనవరి 5న ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేయడమైనదని, ఈ గ్రామ సభలో దృశ్య మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు గోకవరంమండలంలోని ఉన్న 14 గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారి నియమించడం జరిగిందని, గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామపంచాయతీ నందు ఎంపీడీవో ఎం గోవిందును ఏపీఓ వారిని ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది తెలిపారు. చట్టపరమైన హక్కులు, గురించి విస్తృత అవగాహన కల్పించడానికి 125 రోజులు వేతనం, ఉపాధి హామీ శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు నిర్నేత సమయంలో వేతనాలు చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం, శక్తివంతమైన సాంకేతిక పరిజ్ఞానం, నీటి భద్రత సంరక్షణ సంబంధించిన పనులు గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి పనులు జీవనోపాధి మెరుగుదల పనులు వాతావరణంలో మార్పులు, ప్రతికూల వాతావరణం పరిస్థితులు ఎదుర్కొనే పనులు చేపట్టడం వంటి నాలుగు ప్రధాన కేటగిరీలు పనులు చేపట్టడం మొదలగు అంశాలు గురించి ఈ గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి,పులపర్తి బుజ్జి,ఇంకోటి బాపన్న దొర, లక్ష్మ, మంగరావు, దుర్గాప్రసాద్, పల్లెల బాబీ,వై సూరిబాబు, ఎ పి?

# సాగు రంగంలో నిజామాబాద్ ఘనతను మరింతగా ఇనుమడింపజేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

### జిల్లా అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 05 నేటి శుభోదయ: వ్యవసాయ రంగంలో తనదైన ప్రత్యేకతను కలిగి ఉన్న నిజామాబాద్ జిల్లా ఘనతను మరింతగా ఇనుమడింపజేసేలా సాగు రంగానికి ఎనలేని ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశానికి పర్సన్ ఇంచార్జి హోదాలో కలెక్టర్ అధ్యక్షత వహించారు.నిజామాబాద్,కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. సహకార బ్యాంకు ద్వారా రైతులకు అందిస్తున్న తోడ్పాటు గురించి,వివిధ కార్యక్రమాల అమలు తీరుతెన్నుల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆధునిక సేద్యం దిశగా రైతులను ప్రోత్సహిస్తూ, అవసరమైన వారికి తగిన తోడ్పాటు అందేలా చూడాలన్నారు.ముఖ్యంగా జిల్లాలో పసుపు పండించే రైతులకు పంట సాగు విషయంలో వెన్నుదన్నుగా నిలుస్తూ,ఆధునిక యంత్ర సామాగ్రిని వినియోగిస్తూ పెట్టుబడి ఖర్చులు తగ్గించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా,జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.అవసరమైన పక్షంలో మరిన్ని నిల్వలు తెప్పించే బాధ్యత జిల్లా యంత్రాంగానిదేనని,ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.యూరియా విషయంలో అక్కడక్కడా రైతులలో నెలకొని ఉన్న అపోహలను దూరం చేసేందుకు అభ్యుదయ రైతులు కృషి చేయాలని సూచించారు.మోతాదు మేరకే యూరియా వినియోగించేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. యూరియా ఎరువుల పంపిణీలో అక్రమ రవాణా,బ్లాక్ మార్కెటింగ్,దళారుల ప్రమేయం వంటి అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు వీలుగా ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు.రైతులు ఈ యాప్ ను వినియోగించుకునేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో డీసీసీబీ జనరల్ మేనేజర్ అనుపమ,సీఈఓ నాగభూషణం,లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ సునీల్,ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యవసాయ,ఉద్యానవన,మత్స్య,సహకార తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# జోగన్నగూడెంలో ఆనందం.. లక్ష్మమ్మకు కళ్యాణి లక్ష్మ చెక్కు అందజేత!

### కళ్యాణి లక్ష్మ ఉ మహిళల ఆత్మగౌరవానికి అండ



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం జోగన్నగూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ కు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణి లక్ష్మ పథకం కింద మంజూరైన చెక్కును కేశంపేట తహసిల్దార్ మరియు సంగెం గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల చారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే కళ్యాణి లక్ష్మ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మహిళల సంక్షమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మహమ్మద్ షకీల్, లిగామయ్య, కూడలి రాజు పాల్గొని లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు



పులిచెర్ల, జనవరి 5,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి. ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి, మహా మంగళారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరు కావాలి

### స్పష్టం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 05 నేటి శుభోదయ: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణిలో పాల్గొనాలని ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.70 వినతులు అందగా,వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు.ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజావాణిలో వచ్చే



ఫిర్యాదులను వెంటది వెంటనే పరిశీలించి,పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న తరహాలోనే జిల్లా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం ప్రగతిని పర్యవేక్షించేందుకు ఆన్లైన్ విధానాన్ని అవలంభిస్తామని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని హితవు పలికారు.ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కాకూడదని,కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు.తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు తరలివచ్చి ప్రజావాణిలో వినతులు,ఫిర్యాదులు అందిస్తారని,జిల్లా అధికారులు అందుబాటులో



ఉంటూ పరిష్కరించేందుకు అనువుగా ఉన్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు.ఆయా శాఖలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా క్షత్ర స్థాయిలో ఏమి జరుగుతోందనే విషయాలను తెలుసుకునేందుకు,శాఖా పరమైన అంశాలను గమనించేందుకు ప్రజావాణి కార్యక్రమం వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రజావాణిలో పాల్గొనాలని,ప్రజలు సమర్పించే అర్జీలను పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.కాగా,మండల ప్రత్యేక అధికారులు జిల్లా ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించాలని,క్షత్రస్థాయిలో పర్యటిస్తూ ఆయా కార్యక్రమాలు,పథకాల అమలు తీరును నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు.ప్రతి శాఖ పనితీరు సమర్ధవంతంగా ఉండాలన్నారు.మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నందున,సంబంధిత అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని అన్నారు.ముఖ్యంగా ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ఎలాంటి ప్రలోభాలు,ఒత్తిళ్లకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,ఫాం-6,ఫాం-7 పరిష్కారంలో స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్,నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తదితరులు ఫిర్యాదులు స్వీకరించగా,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.అనంతరం అధికారులు కలెక్టర్ ను ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించారు.

# ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఉప సర్పంచ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు..



చేవెళ్ల నేటి శుభోదయ ప్రతి నిది జనవరి 5..: నేను గ్రామానికి ఉపసర్పంచిగా ఎన్నికైన ఐదు సంవత్సరాల వరకు ఎవడు నన్ను ఏదీ అడగొద్దు నేను ఏదైనా కబ్జా చేస్తా గ్రామ కంటానైన గ్రామంలోని రోడ్లనైనా కబ్జా చేస్తా అడగడానికి మీరు ఎవరు ఇదంతా నా అబ్బా జాగీర్ అంటూ గ్రామస్తులపై దాడులకు దిగిన అప్ప రెడ్డి గూడ ఉపసర్పంచ్ పై గ్రామస్తులు సోమవారం ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేశారు వివరాల్లోకి వెళితే ఎక్కడైనా గెలిచినవారు ఓడిన సర్పంచ్ అభ్యర్థులుగా తో గాని వార్డు సభ్యులతో గాని కలుపుపోయి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా పనులు చేశారు కానీ మండల పరిధిలోని అప్పారెడ్డి గూడ గ్రామం విషయంలో పూర్తిగా దీనికి భిన్నంగా ఉంది అందుకే పోలీస్ స్టేషన్లో ఈ ఊరు పేరు హెడ్లిస్ట్ లో ఉంది గ్రూపు



రాజకీయాలకు ఈ గ్రామం అడ్డగా మారింది. గతంలో గెలిచిన సర్పంచ్ కొడుకు గ్రూపు రాజకీయాలు చేసి గతంలో ఎన్నికల్లో ఓడిపోయినా అభ్యర్థులతో విభేదిస్తూ గ్రామ అభివృద్ధి విషయంలో ఎప్పుడు ఎవరు ప్రశ్నించినా వారిపై దాడులకు పాల్పడేవారు అప్పటినుండి నెలకు ఒకటి రెండు కేసులు పోలీస్ రికార్డులలో నమోదయ్యేది కానీ గ్రామం మాత్రం గ్రామపంచాయతీ కనకమామిడి గ్రామం నుండి విడిపోయిన నాటి నుండి ఇప్పటివరకు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది. అది అలా ఉండగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్ అయినా గ్రామంలో ఏ పని చేయాలన్నా అందరినీ కలుపుకొని పోవాలి అనే ఆలోచన లేకుండా గ్రూపు రాజకీయాలు చేస్తూ సర్పంచ్ భర్త గొడవలకు కోరుకుంటున్నాడు అప్పటి తెలంగాణ ప్రభుత్వం గ్రామాల సుందరి కరణ పేరుతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గ్రామాల పారిశుధ్యం చేయాలి అన్న సంకల్పంతో పరిసరాలలో గాని పాత ఇల్లు గాని పాత బావులు గాని గ్రామంలో ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని గ్రామంలో పశువులను సైతం గ్రామం మధ్యలో పెట్టకుండా గ్రామం అవుతల పెట్టాలనే దృఢ సంకల్పంతో ఒక జీవో నే ప్రవేశపెట్టి గ్రామాలను సుందరికరించింది. గ్రామాలు పచ్చదనంతో నిండాలని గ్రామంలో హరితహారం పేరుతో మొక్కలు నాటించింది కానీ అప్పారెడ్డి కూడా గ్రామంలో మాత్రం ఏ చెట్టు ఎక్కడ పెట్టాలో అన్న ఇంటిత జ్ఞానం లేకుండా అప్పటి సర్పంచ్ సైతం పైపులైన్ల పైన రోడ్లపైన చెట్లు పెట్టడం జరిగింది. అవి పెరుగుతా ఉంటే కరెంటు వైర్లకు ఇబ్బంది. అవుతున్నాయని ఇప్పుడు వాటిని నరికేస్తున్నారు అది చాలదన్నట్టు కొత్తగా ఎన్నికైన ఉప సర్పంచ్ నడిరోడ్డులో ఎస్సీ కాలనీ మధ్యలో గడ్డివాము తెచ్చిపెట్టి పెంట కుప్పలు , బర్రెలను కట్టేస్తున్నాడు వాటిని తొలగించాలని గ్రామస్తులు అడిగితే వారిపై నేను ఉపసర్పంచ్ రోడ్డైనా పెడతా ఎక్కడైనా పెడతా నన్ను అడిగే నాథుడు లేడు మీ దిక్కున చోట చెప్పుకోండి అంటూ కుటుంబ సభ్యులతో సహా అడిగిన వారిపై దాడులకు పడుతున్నారని



గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగి కనీసం నెల రోజులు కాలేదు గ్రామంలో సర్పంచ్ భర్త ఆయన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ గ్రామంలో ఏ పని చేసినా వార్డు సభ్యులకు తెలపాలన్న ఇంకిత జ్ఞానం లేకుండా నా వార్డులో వచ్చి ఇష్టంతో పెంచుకున్న చెట్లను సైతం జెసిపితో తీసేశాడు గ్రామంలోని ఐదో వార్డు సభ్యుడుగా ఎన్నికైన నా వార్డులో పని చేసేటప్పుడు నాకు చెప్పకుండా సర్పంచ్ భర్త అతని అనుచరులతో కలిసి నా వార్డులో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే నేను వార్డు సభ్యుని నాకు విలువ లేదా అప్పారెడ్డి గూడ గ్రామం మహిళా సర్పంచ్ ఉంది. అన్ని ఆమె భర్తనే చేస్తే మరి మహిళా రిజర్వేషన్ ఎందుకు మేము వాడు సభ్యులము ఎందుకు ఇది కచ్చితంగా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడు సర్పంచ్ భర్త తీరు మార్చుకోవాలి లేదంటే అధికారులు అతనిపై చర్యలుతీసుకోవాలికాలనీవాసులు.. సిహెచ్.శ్రీనివాస్ తెలియజేశారు

# వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షంచిన జిల్లా కలెక్టర్



### ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని / పెద్దపల్లి, జనవరి -05, నేటిశుభోదయ: జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో





ప్రసవాల సంఖ్య కొంత తగ్గిందని, ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఏం రిజిస్ట్రేషన్ నుంచి టీకాలు వేయించడం, రెగ్యులర్ చెకప్, ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే లోపం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రసవం తర్వాత కూడా బాలింత, శిశువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆర్.బీ.ఎస్.కే బృందాలు రెగ్యులర్ గా ప్రభుత్వ స్కూల్స్ ను తనిఖీ చేస్తూ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాలు సందర్శించినట్లుగా పాఠశాలల కు సర్టిఫైట్ జారీ చేయాలని, సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు జరిగేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డీ సర్వే 82% జరిగిందని ఆ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మార్చి నెలాఖరు వరకు 100% ఎన్.సి.డి సర్వే పూర్తి చేయాలని, ఎన్.సి.డి సర్వేలో మధుమేహం బిపి ఉన్నవారికి ప్రభుత్వం తరఫున అవసరమైన మెడికల్ కిట్ లు రెగ్యులర్ గా అందించాలని అన్నారు. ప్రతి వారం ఎం.ఎల్.హెచ్.పి లు 50 ఎన్.సి.డి సర్వే శాంపిల్స్ ర్యాండం గా క్రాస్ చెక్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పాజిటివ్ గా తేలిన టిబి కేసుల వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్, అవసరమైన చికిత్స, ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అన్నారు. క్షత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. పీ.హెచ్.సి లో మరమ్మత్తు గురైన వైద్య పరికరాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యశ్రీ పరిధిలో స్పెషలిస్ట్ వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అధికంగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల రోగులు మంచి అభిప్రాయంతో ఉండేలా మన పని తీరు ఉండాలని అన్నారు. వైద్యులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను నిరాకరించడానికి వీలు లేదని అన్నారు. రోగులతో ప్రవర్తించే తీరు పట్ల సిబ్బంది, నర్సులను ఎప్పటికప్పుడు ట్రైన్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధనల మేరకు పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఆరోగ్యశాఖ అధికారి వాణిశ్రీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు.

**ఓటిపి వంటి వ్యక్తిగత వివరాలను ఎవరికి షేర్ చేయకండి. - ఏన్కూర్ ఎస్సై సంధ్య**




ఏన్కూర్, నేటి శుభోదయం:: ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు, ఏన్కూర్ లో ఎస్సై సంధ్య ఆధ్వర్యంలో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంధ్య స్థానిక ప్రజలతో మాట్లాడుతూ...... ప్రస్తుత కాలంలో జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్ లింక్‌లను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరికీ షేర్ చేయకూడదని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాలని ఎస్సై సంధ్య సూచించారు. బాధితులు ఎంత త్వరగా స్పందిస్తే, పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.




# దేశవ్యాప్తంగా జిఎస్టి విధానం అమల్లోకి వచ్చాక రాష్ట్రాల ఆర్థిక పురోగతి గణనీయంగా పెరిగింది

**అసెంబ్లీ సమావేశంలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా వెల్లడి**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 05 నేటి శుభోదయ: దేశవ్యాప్తంగా కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాల ఆర్థిక పురోగతిలో గణనీయంగా మార్పు వచ్చిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకులు కానీ,మధ్యతరగతి కుటుంబాలు వారు కలలుకనే ఫోర్ వీలర్ వాహనాలపై జిఎస్టి విధానం వల్ల సుమారు లక్ష రూపాయల వరకు తగ్గింపు ధర వచ్చిందని ఇందుకు సాధారణ మధ్య కుటుంబంలో ప్రజలు ఎంతగానో ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.ప్రపంచంలోనే ఆర్థిక వ్యవస్థలో భారతదేశం మూడో స్థానంలో నిలిచిందని ఆయన అన్నారు.అందుకని నిత్యవసర సరుకులు తగ్గింపు తో దసరా,దీపావళి పండగలు ఎంతో సంతోషంగా జరుపుకున్నారని ఆయన అన్నారు.

# నిజాలను నిర్భయంగా వెలికి తీయాలి

**నేటి శుభోదయ క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సమాజంలో జరుగుతున్న అవినీతి పై క్షత్ర స్థాయిలో పరిశీలన చేసి వార్తలను నిర్భయంగా వెలికి తీయాలి అని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో గల కలెక్టర్ కార్యాలయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో c నేటి శుభోదయc దినపత్రిక ఆధ్వర్యంలో 2026 సంవత్సరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా వ్యవహరించాలని సూచించారు. సమాజంలో కుళ్ళు, కుతాంతరాలు కు సంబంధించిన విషయం లో ప్రతి ఒక్కరూ స్పందించి మంచి వైపు ప్రయాణం చేసే విధంగా మార్పు కోసం పాటుపడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపిఆర్ఓ, టియుడబ్ల్యూజే ( ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కే రామనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు,మైసా పాపారావు, రాష్ట్ర, జాతీయ నాయకులు నలజాల వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, నగర అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, చారీ, నాయకులు మాధవరావు యెగినాటి, మురళి తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా నేటి శుభోదయ క్యాలెండర్ ను ఖమ్మం అడిషనల్ ఎస్పీ రామానుజం ఆవిష్కరించారు.



# పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క- కొమురయ్య దంపతులు



మంథని / రామగిరి, జనవరి -5, నేటిశుభోదయ : మంథని డివిజన్ రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలో పీర్ పహాడీ షరీఫ్ దర్గా వద్ద నిర్వహించే ఉర్సు ఉత్సవాలు లలో భాగంగా ఆదివారం రాత్రి బేగంపేట్ గ్రామంలో దర్గా నిర్వాహకులు ముజాయిద్, కట్ల శ్రీను, బాబా లా ఆధ్వర్యంలో నిర్వహించే ఉర్సు ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన రామగిరి మండలం మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్ దంపతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ....మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుంది.ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి సందల్ ఉత్సవం సంప్రదాయబద్ధంగా కవ్వాలి, ఫాతిహా, దువాలు ముస్లిం ఆచారాల ప్రకారం జరుగుతాయన్నారు. పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు ముస్లింఉహిందూ భక్తులు కులమతలకు అతీతంగా అధిక సంఖ్యలో ప్రజలు హాజరై స్వామివారి దర్బార్ వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. మతభేదాలు లేకుండా అందరూ కలిసి పాల్గొనే ఈ పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలు సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంథని చంటి, ఉప సర్పంచ్ సందేలా రేణుక కుమార్, దర్గా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం... వాస్తవాలు..

**భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం తెలుగుదేశం, చంద్రబాబు పుణ్యమే.**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....**



నేటి శుభోదయ అమరావతి డిసెంబర్ 5 భోగాపురం ఎయిర్ పోర్టు ఈ ఎయిర్ పోర్టు నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ అంతా తెలుగుదేశం ప్రభుత్వమే. చంద్రబాబు పుణ్యమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్టు ఏర్పాటుకు ఆలోచన చేసింది, చంద్రబాబు ప్రభుత్వం. నిర్మాణం పూర్తి చేసింది. కూటమి ప్రభుత్వమే నాని ఆయన తెలిపారు 2014-19 మధ్య కాలంలోనే భోగాపురం ఎయిర్ పోర్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని. ఇప్పుడు ఐదేళ్ల గ్యాప్ తర్వాత కూటమి ప్రభుత్వం వచ్చాక ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను పరుగులు పెట్టించిందని. 95 శాతం మేర పనులను పూర్తి చేయించిందని ఆయన తెలిపారు 2026 జనవరి 4 తేదీన భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి ఫ్లైట్ ల్యాండ్ అయిందని మరో ఐదారు నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం కానుందని ఆయన తెలిపారు. ఆలోచన మొదలు అనుమతులు వరకు టీడీపీ ప్రభుత్వమే కృషి చేసిందని. శంకుస్థాపన మొదలు నిర్మాణం పూర్తి చేయడం వరకు కూటమి ప్రభుత్వమే పని చేసిందని ఆయన తెలిపారు ఉత్తమాటలు ఉత్తర కుమార ప్రగల్భాలు ....:

## వాస్తవాలు.... ఇలా ఉంటే...

వైసీపీ చేసే ప్రచారం మరో విధంగా ఉందని ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తి కావడానికే తామే కారణం అన్నట్టుగా వైసిపి పేటియం బ్యాచ్ ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు భోగాపురం ఎయిర్ పోర్టు గురించి వివిధ సందర్భాల్లో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలను ఉత్తరాంధ్ర ప్రజలు మరిచిపోలేదని అన్నీ గుర్తుంచుకున్నారని ఆయన తెలిపారు. ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్ పోర్టు ఎందుకంటూ జగన్ మోహన్ రెడ్డి అన్న మాట వాస్తవం కాదా...? లేదంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూపించమంటారా...? అని ఆయన మండిపడ్డారు. కోర్టులకు వెళ్లి భోగాపురం ఎయిర్ పోర్టును ఆపేద్దామని జగన్ బహిరంగంగా ప్రకటించింది వాస్తవం కాదా..? లేదంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూపించమంటారా...? అని ఆయన సవాల్ విసిరారు విశాఖపట్నం ఎయిర్ పోర్టులోనే మధ్యాహ్నం పూట ఈగలు తొలుకుంటున్నారని. ఇంకా కొత్త ఎయిర్ పోర్టు ఎందుకు అని ఉత్తరాంధ్రను అవమానించేలా కామెంట్ చేసింది వాస్తవం కాదా.? లేదంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూపించమంటారా? అని ఆయన వైసీపీ నేతలను నిలదీశారు భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం చేయడమైనది దిక్కుమాలిన ఆలోచన అని జగన్ వ్యాఖ్యానించటము వాస్తవం కాదా? లేదంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూపించమంటారా? అని ఆయన సవాల్ విసిరారు దోపిడీ కోసమే జిఎంఆర్ సంస్థకు ఎయిర్ పోర్ట్ నిర్మాణ బాధ్యతలు నిర్మాణం బాధ్యతలు అప్పచెప్పుతున్నారని కామెంట్ చేసిన జగనే, రెండోసారి శంకుస్థాపన చేస్తూ జిఎంఆర్ లాంటి సంస్థకు ఎయిర్ పోర్ట్ ఇవ్వడం గర్వకారణం అని కామెంట్ చేసింది నిజం కాదా? ఆయన ప్రశ్నించారు.

## మీది విద్వాంసం ... మాది వికాసం ...

కూటమి ప్రభుత్వమే కొనసాగి ఉంటే. ఇప్పటికే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తయిద్దని. భోగాపురం నుంచి 200 విమానాలు రాకపోకలు జరిగేవని ఆయన తెలిపారు విశాఖపట్నంలో ఎత్తైన ఎకో సిస్టం ఏర్పడేదని. సర్వీస్ సెక్టార్ పెరిగేదని రాష్ట్రాదాయం మరింత పెరిగేదని ఆయన తెలిపారు.

## సమగ్ర విజన్ ...

శంషాబాద్ అంతర్జాతీయ మానవశ్రం తరహాలో విభజిత ఏపీకి ఓ అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ ఉండాలనే ఉద్దేశంతోనే 2014 2019 మధ్యకాలంలో ముఖ్యమంత్రి భోగాపురం ఎయిర్ పోర్ట్ నేర్పించాలనే ఆలోచన చేశారన్నారు విశాఖపట్నం ఏపీ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేసే ఉద్దేశంతో విశాఖ సమీపంలోని విజయనగరం జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ ఎయిర్పోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారన్నారు జూన్ 2016 లో ఎం /ఎస్, ఆర్ఐ టిఈఎస్ సంస్థ ద్వారా విమానాశ్రయానికి సంబంధించిన సాంకేతిక ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదికను సిద్ధం చేశారని ఆయన తెలిపారు 2016 ఆగస్టు -అక్టోబర్ మధ్యకాలంలో వివిధ బిల్డర్లతో రెండుసార్లు ప్రీ బిడ్ సమావేశాలు నిర్వహించారు అన్నారు మార్చి 2017లో ప్రాజెక్ట్ అమలను పర్యవేక్షంచేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రాజెక్ట్ స్టీరింగ్ కమిటీ ని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు జూన్ 2018లో ఎయిర్పోర్ట్ తో పాటు ఏరోట్రో పోలిస్ ఏవియేషన్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ మరియు యం ఆర్ ఓ సౌకర్యాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ పోర్టు గా నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచారన్నారు ఫిబ్రవరి 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేశారని ఆయన తెలిపారు ఆ సమయానికి 2502 ఎకరాల భూమిని సేకరించారని ఆయన తెలిపారు ఆ తర్వాత 2024 లో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుంచి త్వరిగతిన పనులు పూర్తి అయ్యాయని. సుమారు 200 ఎకరాల భూమిని చట్టపరమైన వివాదాల నుంచి విడిపించారని ఆయన తెలిపారు ఎమ్మార్వో తయారీ లాజిస్టిక్స్ మరియు స్టీలింగ్ పరిశ్రమల కోసం 500 ఎకరాల భూమిని కేటాయించి, ఏవియేషన్ హబ్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారని ఆయన తెలిపారు ఈ18 నెలల కాలంలో కేంద్ర విమానయాన శాఖ నుంచి ముఖ్యమైన క్లియరెన్స్ లు. సిఐఎస్ఎఫ్ భద్రతా దళాల నియామకం కస్టమ్స్ ఇమిగ్రేషన్ చెక్ పోస్ట్ (ఐసిపి) హోదా వంటి అనుమతులు వచ్చాయని ఆయన తెలిపారు. డిసెంబర్ 2025 లో విద్యానగరాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు

# పింఛన్ల పెంపుపై ప్రభుత్వం గుడ్ న్యూస్.. ముందుగా వాళ్లకే

వైరా నేటి శుభోదయ:: దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఎన్నికల హామీలను అమలు చేయడమే జూలక్ష్యంగా.. ఆసరా పింఛన్ల పెంపుతో పాటు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సంక్షమ పథకాలను అమలు చేస్తుంది.ఈ క్రమంలోనే ముఖ్యంగా దివ్యాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ అందించేందుకు ప్రభుత్వంసన్నాహాలుచేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మేరకు వృద్ధులు, ఇతర వర్గాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు, అలాగే దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000కు పెంచే దిశగా ఆర్థిక శాఖతో కలిసి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని

## ఆర్థిక శాఖ ప్రణాళిక.

ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, ఇతర వర్గాలకు ఇస్తున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు, దివ్యాంగులకు అందుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000కు పెంచే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఆర్థిక శాఖ ప్రణాళికల మేరకు ముందుగా దివ్యాంగులకు పెంపు అమలు చేసి, ఆ తర్వాత దశలవారీగా మిగిలిన వర్గాలకు వర్తింపజేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపైనా ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## 44 లక్షల మంది.

హైదరాబాద్ మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 44 లక్షల మంది వివిధ వర్గాల ప్రజలు ఆసరా పింఛన్లను పొందుతున్నారని గుర్తు చేశారు. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో చర్చించామని, త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీస్తుల్లి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

## మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం.

విద్యా రంగంలోనూ కీలక మార్పులు రానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంధులు, బధిర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీకళాశాలలనుప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఇప్పటివరకు పదో తరగతి వరకే పరిమితమైన బ్రెయిలీ లిపి పుస్తకాలను ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయి వరకు విస్తరించనున్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా దాదాపు 8 వేల మందికి ఉచితంగా సహాయకపరికరాలుఅందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వంముందుల్తోంది. అంతేకాకుండా, దివ్యాంగ జంటల వివాహాలకు కల్యాణలక్ష్మి పథకంతో పాటు అదనంగా మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.కొత్తగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఈ చర్యలు అమలైతే రాష్ట్రంలోని లక్షలాది దివ్యాంగ కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా పెద్ద ఊరట లభించనుందని ప్రభుత్వం భావిస్తోంది.

# 20వ వార్డులో ఇంటింటికి గోడ గడియారాలుపంపిణీ





వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ 20.వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సహకారంతో వార్డు నందు ప్రతి గడపకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్లగంగారావు మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు వీరంశెట్టి సీతారాములు పొదిలి హరినాథ్ మి ట్టపల్లి శ్రీనివాసరావు తాటికొండ రాము దార్నా రాజశేఖర్ గ్రంధి ప్రవీణ్ కుమార్ 21 మాజీ కౌన్సిలర్ బానోత్ లక్ష్మ భాయ్ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రజలకు అందించారు. వాంకుడోత్ బీఖ్య తేజావత్ రాము గుగులోతు దుర్గారావు తేజ వత్తు నాగేశ్వరరావు ఎస్ కే సైదులు జి రవికుమార్ దర్గయ్య గడసందులు ఎస్కే రహీం తేజావత్తు బాలి జి వెంకటేశ్వరరావు బానోతు కృష్ణ బాబు పువ్వాళ్ళ రాము ఈ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైరా మండలంలో ప్రతి గ్రామాల్లో యూరియా పంపిణీ




వైరా నేటి శుభోదయ : వైరా మండలం రూరల్ గ్రామాల్లో లింగనపాలెం, విప్పలమడక, గన్నవరం, గోవిందపురం గ్రామాల్లో యూరియా పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాలలో యూరియా కూపన్స్ రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వైరా మండల తహసీల్దార్ ఎష్ట్ర సురేష్ ఎంపీడీఓ బి సక్రియ మరియు వైరా సబ్ ఇన్స్పెక్టర్స్ పుప్పాల రామారావు, పవన్ లు పర్యవేక్షంచారు.ఈ రోజున కూపన్స్ ద్వారా మండలంలో 1400 యూరియా బాగ్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ తెలియజేసారు.. సరిపడనంత ఉన్నదని రైతులు కృత్రిమ కొరతను దయచేసి సృష్టించవద్దని మండల వ్యవసాయ అధికారి కోరడం జరిగింది అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు మేడా హేమి మా చక్రపాణి ,రంగిశెట్టి కళావతి చంగళ పరశురాములు, కారుమంచి యేసు వ్యవసాయ విస్తరణ అధికారులు సైదులు వాసంతి,కీర్తి పంచాయతీ సెక్రటరి లు గ్రామ పాలన అధికారులు పాల్గొనడం జరిగింది.

# మంచిర్యాలలో ఆధ్వానంగా హెూటల్ ల నిర్వహణ..!

**పరిశుభ్రతకు దూరంగా.. నిబంధనలకు విరుద్ధంగా**

**జాడ లేని ఫుడ్ సేఫ్టీ అధికారులు**



మంచిర్యాల జనవరి 5, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మంచిర్యాల జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా తినుబండారాలు పరిశుభ్రతకు దూరంగా, నిబంధనలకు విరుద్ధంగా హెూటల్ నిర్వాహకులు నిర్వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ మధ్య కాలంలో భోజన ప్రియులు రకరకాల తినుబండారాల పట్ల ఎక్కువ ఆసక్తి చూపడంతో హెూటళ్లలో ఎక్కడ చూసిన తినుబండారాలు నియమ నిబంధనలకు విరుద్ధంగా మురికి కాలువల పక్కన సందులలో, చెత్తాచెదారం ఉన్నచోట మూడు పూలు ఆరు కాయల వలె విరజల్లుతున్నాయి. కుళ్ళిన ఆహార పదార్థాలు, పురుగులతో కూడిన తినుబండారాలు అమ్ముతున్నప్పటికీ అనేక మార్లు వీడియోలు వైరల్ అయితున్నప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడలేదని పలువురు వినియోగదారులు బెంబలెత్తుతున్నారు. జిల్లా కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొంది అంటే మారుమూల ప్రాంతాలలో ఇంకా ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. హెల్త్ ఆఫీసర్లు కానీ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు కానీ ఇంతవరకు ఎక్కడ తనిఖీ నిర్వహించినట్టు దాఖలాలు లేవని పలువురు విమర్శిస్తున్నారు. హెూటల్ నిర్వాహకులు మాత్రం నాణ్యత లోపించినటువంటి ఆహార పదార్థాలు వడ్డిస్తూ ఘుమఘుమలురించే వంటలని, మసాలాలు దట్టంగా వేస్తూ డబ్బులు దండుకుంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. తాజాగా జరిగిన సర్వేలో తెలంగాణ ప్రాంతంలో హెూటల్ నిర్వాహకులు శుద్ధమైన నీటిని ఉపయోగించకపోవడంతో నిత్యం హెూటల్లో భోజనం చేసేవారికి ప్రేగు, కిడ్నీ, సంబంధిత వ్యాధులు వచ్చి ప్రాణాలు కోల్పోతున్నట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో కోన్ని హెూటళ్ల నిర్వహణ ఆద్వానంగా మారింది. మరికొన్ని హెూటళ్లలో మాత్రం మరుగుదొడ్లు, మూత్రశాలల, సౌకర్యాలు కూడా సరిగా లేకపోవడం వల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ 2006 చట్టం ప్రకారం పాటించని నియమ నిబంధనలు హెూటల్ యాజమాన్యాలపై, శుభ్రత లోపించినటువంటి హెూటల్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జనవరి 5, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితకాలంలో ఆలోచనల్లో వచ్చే మార్పులు డాక్యుమెంటరీ రూపంలో అందించడం. అభినందనీయం

### పెనమలూరు ఎమ్మెల్యే. బోడె ప్రసాద్



పెనమలూరు, జనవరి 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మనిషి జీవిత కాలంలో ఆలోచనలలో వచ్చే మార్పులను డాక్యుమెంటరీ రూపంలో అందించిన పామర్తి శివ అభినందనీయుడని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. సోమవారం పెనమలూరు నియోజకవర్గం పోరంకి తెదేపా కార్యాలయంలో శివఆర్ట్స్ క్రియేషన్ బ్యానర్ ద్వారా ఆస్కార్ కు అర్హత పొందిన డాక్యుమెంటరీ డైరెక్టర్ పామర్తి శివని సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా జిల్లాకంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పామర్తి శివ చిత్ర పరిశ్రమ పట్ల ఆసక్తి, సామాజిక పరిస్థితులపై పూర్తి అవగాహనతో, మనిషి జీవిత కాలంలో ఆలోచనలలో మార్పులను దిమ్యాన్ డాక్యుమెంటరీ రూపంలో అందించడం శుభపరిణామమని అన్నారు. ప్రజలు తమను తాము విశ్లేషణ చేసుకునేలా అవకాశం ఉండి, జీవనవిధానంలో చైతన్యం తీసుకువచ్చేలా ఉందన్నారు.దిమ్యాన్ డాక్యుమెంటరి ఆస్కార్కు అర్హత పొందడం అభినందనీయం అన్నారు. జిల్లా తెదేపా అధ్యక్షులు శ్రీ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ, దిమ్యాన్ డాక్యుమెంటరీ ఫిలిం కథ, దర్శకత్వం చేసిన బిసి వర్గానికి చెందిన పామర్తి శివ కృష్ణాజిల్లావాసి కావడం అభినందనీయని అన్నారు.ఈ ఫిలిం ఆస్కార్ కి అర్హత సాధించడం సంతోషం గా ఉందన్నారు. డైరెక్టర్ పామర్తి శివ, నటినటులు లు ఆర్ట్ డైరెక్టర్ బీ.వీ అందరూ, చిత్ర పరిశ్రమలో ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పితా గోపీచంద్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ బీసీ సెల్ అధ్యక్షుడు సంగేపు రంగారావు పామర్తి బాబి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జనవరి 5, నేటి శుభోదయ బ్యూరో : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్షెట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మ గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని వార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని, తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందే లక్ష్మ తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్ కు చెందిన చింతల లక్ష్మ తన భర్త చనిపోయారని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణంలోని 29వ వార్డు లో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్ జనవరి 5, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దుర్గం అమ్మక్క గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన సోగాల సోమయ్య తన పేరిట గ్రామంలో పట్టా భూమి ఉందని, మోకాపై తక్కువగా ఉందని చూపుతున్నారని, కొలతలు చేసి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన కంపెల లలిత తన కుమారుడు భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ మరణించినందున భీమా డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామానికి చెందిన మారేశెట్టి వెంకయ్య తాను సాగు చేస్తున్న భూమిని ఆన్ లైన్ లో ఎక్కించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన రామ్ టెంకి అమ్ము బాయి తన ఆధీనంలో గల వ్యవసాయ భూమిని పట్టా చేసి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం దుర్గా నగర్ కు చెందిన సుధీర్ మిస్త్రి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికలపేట మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన చందా కరుణాకర్ తనకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పులిచెర్ల మండలంలో మొక్కుబడిగా ఉపాధి గ్రామసభలు

### యాప్ లో ఫోటో అప్లోడింగ్ కోసమేనా!
### గ్రామాలలో టామ్ టామ్! కు రామ్ రామ్!
### ఉదాసీనత ధోరణిలో ఉపాధి అధికారులు




పులిచెర్ల, జనవరి 5,(నేటి శుభోదయ) :కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం కొత్త చట్టం తీసుకురావడం దీనిపై గ్రామాలలో శ్రామికులకు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలు కాగితాలకే పరిమితం చేసి మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించిన. పులిచెర్ల మండల ఉపాధి హామీ పథకం అధికారుల తీరు ఇది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వి.బి. జి. రామ్ జి పథకంతో కొత్త చట్టాన్ని రూపొందించింది. అయితే ఈ చట్టం లో పనులు గురించి పూర్తిస్థాయిలో అధికారిక ఉత్తర్వులు రాకపోయినా చట్టం పేరు పై అవగాహన కల్పించాలని ఇందుకు జనవరి 5వ తేదీ సోమవారం మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలలో గ్రామసభ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల మేరకు గ్రామ సభ నిర్వహించాలంటే నాలుగు రోజుల క్రితమే ప్రజాప్రతినిధులు, శ్రామికులు రైతులకు, మీడియా ప్రతినిధులకు తెలియ చెప్పాలి అలాగే గ్రామాల్లో గ్రామసభ గురించి టామ్ టామ్ వేయాలి. అయితే ఉపాధి అధికారులు మొక్కుబడిగా ప్రజాప్రతినిధులకు చెప్పడం జరిగింది. అయితే టామ్ టామ్ వేయకపోవడం మీడియాకు సమాచారం ఇవ్వకపోవడం గ్రామసభల సంగతి. శ్రామికులకు రైతులకు తెలియకుండా పోయినది. ఏదో ఉన్నత అధికారులు చెప్పారని మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించి. ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయడంతో గ్రామసభ నిర్వహించినట్లు అధికారులకు రిపోర్ట్ పంపారు. గ్రామ సభ గురించి ఎంపీడీవో రాజశేఖర్ బాబును వివరణ కోరగా గ్రామసభ నిర్వహించామని, సమాచారం సంగతి అడిగి చెప్తానని అన్నాడు.

## ఆంజనేయస్వామి గుడి నిర్మాణనికి ఉప్పల ట్రస్ట్ 45000 వేలు విరాళం

### 45000 రూపాయల చెక్కు అందజేసిన ఉప్పల అఖిల్, అనిల్




జనవరి 5 తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం గడ్డమిది తండా గ్రామ పంచాయితీ పరిధిలో వున్నా అర్లకుంట తండా లో ఆంజనేయ స్వామి నిర్మిస్తున్న గుడి కి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 45000 రూపాయలు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇద్దరు కుమారులు పెద్ద అబ్బాయి అఖిల్ చిన్న అబ్బాయి అనిల్ 45000 వేల రూపాయల చెక్కును ఆర్లకుంట మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ కి అందజేయడం జరిగింది. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో భీమ్లాల్ దశరథ నాయక్ శ్రీరామ్, కిషోర్ నాయక్,రాజు నాయక్, బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థను పటిష్ట పరిచేలా నారా లోకేష్ మార్పులు చేపట్టారు

### ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి



పెనమలూరు, జనవరి 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) విద్యావ్యవస్థను పటిష్ట పరిచేలా,భవిష్యత్తు నాయకులు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయిలో మార్పులు తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి లు అన్నారు. సోమవారం పెనమలూరు నియోజకవర్గ పరిధిలోని తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి బిజెర్ నగర్లో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్ట పరిచేందుకు భవన నిర్మాణానికి 23.95లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.బలహీనవర్గాల విద్యార్థులకు మెరుగైనవిద్యను అందించడంతో పాటు, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించే భాగంలో పాఠశాల భవనాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో పెనమలూరు నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో ప్రజలందరికీ సంక్షమం అభివృద్ధి అందించే అవకాశం వచ్చిందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, రాష్ట్ర అగ్రిపుల క్షత్రియ డైరెక్టర్ పీత గోపీచంద్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు సిరిగిరి మధు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని/రామగిరి, జనవరి-06 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గం రామగిరి మండలం లోని ఆదివారంపేట గ్రామంలో ఉట్ల సతీష్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. కల్వచర్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఉపసర్పంచ్ కాసుప మహేందర్,దాసరి మొగిలి లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మరియు తాటి అమ్మక్క ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి, నాగేపల్లి గ్రామంలో ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులు ఎరుకల రాజేశం, ఎరుకల శ్రీకాంత్ లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి మరియు లద్నాపూర్ గ్రామంలో నరివేద్ది శ్రీనివాస్ కు ఇటివల కంటి శస్త్ర చికిత్స జరుగుగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ . ఆయన వెంట రవీందర్, పూదరి సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.



## జాతీయస్థాయి రంగోత్సవ్ పోటీలలో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ






ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ స్థాయి రంగోత్సవ్ హ్యాండ్ రైటింగ్ మరియు కలరింగ్ పోటీలలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు ప్రతిభ కనపరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన వివిధ తరగతుల విద్యార్థులు 39 మంది జాతీయ పోటీలలో బహుమతులు గెలుచుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులకు సోమవారం పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మెడల్స్ ను అందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు లాస్య ప్రియ, వేధన్య, మోక్షత్ కృష్ణ, మనీష్,పునర్వి, యోగితారెడ్డి, ప్రణీత శ్రీ ,జస్విక్, స్వీ కృతి, గాత్రి, అభయ్ కృష్ణ, సాయి స్కందన్, నిరూప, ప్రహాసిని, ధన్విక్, ధాత్రి శ్రీ, కార్తీ సుదీక్ష ,సాయిష్, యక్షత్, వీక్ష, మోక్షశ్రీ, ముబీనలి, చతుర్వేద్, ఆద్య, సహస్ర, దీపక్, హర్షిత, రిషాన్ జాదవ్, పవిత్ర, యశస్విని లకు మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు రంగోత్సవ్ జాతీయస్థాయి పోటీలలో మెడల్స్ సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాల విద్యార్థులు పలు రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీలలో బహుమతులు సాధించి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారని పేర్కొన్నారు. చదువుతోపాటు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం వలన తమ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయి పోటీలలో రాణిస్తున్నారని తెలియజేశారు. ఈ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.











## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఏ.ఎం.సి డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా-సునంద



జనవరి 5 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం వంకరముని కృష్ణయ్య ఆక్సిడెంట్ లో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న ఏఎంసిడైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా-సునంద సహకారంతో 3000 రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,జూలపల్లి శీనివాస్,సురేష్,కుమార్,శేఖర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## 11 న ఖమ్మం నిజాంపేట్ మస్జిద్ లో గొప్ప ఇస్లాం ధార్మిక బహిరంగ సభను సక్సెస్ చేయండి

### - జనాబ్ ముఫ్తి అలావుద్దీన్ సాహెబ్ పిలుపు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇస్లాం - ధర్మం - బోధనలు - పరివర్తన అనే అంశంపై ప్రతి ముస్లిం సోదర సోదరీమణులు మహమ్మద్ ప్రవక్త మహమ్మద్ స.అ.స. చూపిన మార్గంలో పయనించాలని కోరుతూ ఈ నెల 11 న ఖమ్మం నగరంలోని వైరారోడ్ ప్రాంతంలో గల నిజాంపేట్ మస్జిద్ లో గొప్ప ఇస్లాం ధార్మిక బహిరంగ సభను సక్సెస్ చేయాలని జనాబ్ ముఫ్తి అలావుద్దీన్ సాహెబ్ (ఇమామ్ - వ - ఖతీబ్ మస్జిదే, (నిజాంపేట్.) పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలోని నిజాం పేట్ మస్జిద్ ఆవరణలో ధార్మిక సభకు చెందిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లాం - ధర్మం - బోధనలు - పరివర్తన సమాజంలోని రుగ్మతలు అనే అంశాలపై ఈనెల 11 వతేది ఆదివారం సా?గం॥6.30 ని?లకు గొప్ప ధార్మిక సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ధార్మిక సభకు ముఖ్య అతిథిగా జనాబ్ హజరత్ మౌలానా షేక్ రిజ్వానుద్దీన్ మారూఫి సాహెబ్ (అధ్యాపకులు హదీస్ విభాగం, మదరసా, ఇషాతుల్ ఉలూమ్, అక్కల్ కూవా, మహారాష్ట్ర) సభాధ్యక్షులుగా జనాబ్ హజరత్ మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మి (ఉపాధ్యక్షులు, జె.యు.హెచ్. తెలంగాణ, జిల్లా అధ్యక్షులు, ఖమ్మం.), నిజాం పేట్ మస్జిద్ నిర్వహణ కమిటి ముస్లిం యువత, ఖమ్మం. పర్యవేక్షణలో జరిగే సభకు ఖమ్మం సోదర, సోదరీమణులు, అత్యధిక సంఖ్యలో హాజరై ఈ ఆధ్యాత్మిక సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసభకు విచ్చేసిన స్త్రీలకు ప్రత్యేక వరదా సౌకర్యము కూడా కలదని పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తవ్వాఫ్ టూర్ అండ్ ట్రావెల్స్ హజ్ ఉమ్రా సర్వీసెస్ సంస్థ అధినేత, మస్జిద్ ఏ జైన్ హాఫీజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్, మహమ్మద్ సాజిద్, అహ్మద్ ఖాజా, సయ్యద్ గౌస్ పాషా, మహమ్మద్ జహ్వార్, మహమ్మద్ అఫ్జల్ అలీ,ఎంఏ సమద్, అహ్మద్ పాషా,చాంద్ పాషా, హాఫీస్ అబ్దుల్లా,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో బిఆర్ ఎస్ ఎదురుగాలి వీస్తోంది అనడానికి నిదర్శనం ఖమ్మం నగరంలో ఆ పార్టీ కి పెద్ద ఎత్తున రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వానికి బిఆర్ ఎస్ కు ఆ పార్టీ కార్పొరేటర్లు రాజీనామా చేసి కాంగ్రెస్ జై కొట్టిన కార్పొరేటర్లు. బీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి 5 గురు మహిళా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి తుమ్మల నాయకత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో గాంధీ భవన్ లో సోమవారం అధికారంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. 12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మ, 25 వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, 32 వ డివిజన్ కార్పొరేటర్ దోనవన్ సరస్వతి, 40.వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ , 55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి లు కాంగ్రెస్ పార్టీ లోకి చెరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు సమర్ధవంతమైన నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉంది అని వారు తెలిపారు. పార్టీ మారిన కార్పొరేటర్లు తో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ బలం మరింత పెరిగినట్లైంది. ఖమ్మం జిల్లాలో బిఆర్ ఎస్ కు గ్రాఫ్ పడిపోయిందనే అనేది నగ్నసత్యం.



# ఏ. పి. లో మరో మూడు చోట్ల బీసీ ఐఎఎస్ స్టడీ సర్కిళ్లు

## రాష్ట్ర బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత

## అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం

## బీసీ బిడ్డలు ఉన్నత స్థానాల్లో ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం : మంత్రి సవిత



విజయవాడ, జనవరి 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్రంలో మరో మూడు చోట్ల బీసీ ఐఎఎస్ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయనున్నామని, వాటి ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందజేయనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అమరావతిలో అయిదెకరరాల్లో రాష్ట్ర స్థాయి బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ సెంటర్ ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత కోచింగ్ పొందుతున్న అభ్యర్థులతో ముచ్చటించారు. విద్యా బోధన, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బీసీ బిడ్డలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల్లోని కీలక స్థానాల్లో బీసీలు ఉండాలన్నది ఆయన ఆకాంక్ష అని అన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగ బీసీ అభ్యర్థులకు ఉచిత సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలు ఉచిత శిక్షణ అందజేస్తున్నామన్నారు. గతేడాది మంది అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిల్స్ కోచింగ్ అందజేశామన్నారు. మెగా డీఎస్సీని దృష్టిలో పెట్టుకుని, సుమారు అయిదు వేల మందికి శిక్షణ అందివ్వగా, వారిలో 281 మంది టీచర్ పోస్టులు సాధించారన్నారు. ఈ ఏడాది కూడా ఉచిత సివిల్స్ కోచింగ్ ప్రారంభించామని, 100 మంది అభ్యర్థులకు నాణ్యమైన ఆహారం, వసతులతో కూడిన విద్య అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని, బీసీ అభ్యర్థులు సివిల్స్ పోటీ పరీక్షల్లో సత్తా చాటాలని ఆకాంక్షంచారు. రాష్ట్రంలో కొత్తగా మరో మూడు చోట్ల బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసి, సివిల్ సర్వీసెస్ లో ఉచిత కోచింగ్ అందివ్వనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో రాష్ట్ర స్థాయి బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ అధికారులు భీమశంకర్, తానూజరాణి తదితరులు పాల్గొన్నారు. దీనిపై పలువురు విద్యార్థిని విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ తీసుకోవాలంటే ఆర్థిక భారం పడుతుందని రాష్ట్రప్రభుత్వం అమరావతిలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్




ఖమ్మం, వైరా , నేటి శుభోదయ ::: విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేసుకున్న బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలి. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా 5 రోజు వైరాలో స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు. భాగంగా ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి పిల్లలను తీస్తుళ్తున్న వాహనాలపై తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని రెండు స్కూలు బస్సులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యాలు ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫిట్ తీసుకున్న తర్వాతనే విద్యార్థులను ఎక్కించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలియజేశారు. విద్యాసంస్థల నిర్వాహకులు పాఠశాల బస్సులను తప్పనిసరిగా ఫిట్నెస్ చేపించుకోవాలి. దాంతోపాటు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఫైర్ కిట్టు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోతే ఫిట్నెస్ సర్టిఫిట్ ఇవ్వకపోవడం జరగదు. ప్రతి బస్సుకు అనుభవజ్ఞులైన లైసెన్స్ కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బస్సుకు డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఫుట్ బోర్డ్ వద్ద ఉండాలి. విద్యా సంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో బస్సులు తోల వద్దని సూచించారు. అదే విధంగా విద్యాసంస్థల వాహనాల్లో లౌడ్ స్పీకర్స్ లాంటివి ఏర్పాటు చేయవద్దని వరప్రసాద్ తెలిపారు. ప్రతి పాఠశాల. కళాశాల బస్సులు ఫిట్నెస్ తోపాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. రాజశేఖర్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్పాట్కస్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెూంగార్డు ఆలీ వైరా రవాణా శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.





# సైబర్ సెక్యూరిటీ భవిష్యత్ అవకాశాలపై నిపుణుల అవగాహన వర్క్షాప్




ఖమ్మం, నేటి శుభోదయ ::: సైబర్ సెక్యూరిటీ రంగంలో విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నిపుణులు తెలిపారు. ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో సైబర్ సెక్యూరిటీ ఉ భవిష్యత్ అవకాశాలు, పరిశ్రమ అవగాహన అనే అంశంపై ఒక రోజు వర్క్షాప్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పరిశ్రమకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి వర్క్షాప్లు విద్యార్థుల భవిష్యత్కు దోహదపడతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ అత్యంత కీలకమైన రంగమని, విద్యార్థులు ఈ రంగంలో నైపుణ్యాలు సాధించి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి వర్క్షాప్లు విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి భవిష్యత్ _రీర్కు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి వనరుల వ్యక్తిగా ఎస్. ప్రదీప్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ మేనేజర్, హాజరై, సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యత, ప్రస్తుత పరిశ్రమ అవసరాలు, హ్యాకింగ్ ముప్పులు, డేటా రక్షణ, అలాగే ఈ రంగంలో_రీర్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా గ్లోబల్ స్థాయిలో అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాయ్, సెక్రటరీ రామకృష్ణ సేవా సమితి మాట్లాడుతూ, రామకృష్ణ సేవా సమితి ఒక స్వచ్ఛంద సేవా సంస్థగా సమాజ సేవను ప్రధాన లక్ష్యంగా పని చేస్తోంది. ఈ సమితి విద్య, ఆరోగ్యం, యువజన అభివృద్ధి, మహిళా సాధికారత, సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక విలువల ప్రోత్సాహం వంటి అనేక రంగాల్లో సేవలు అందిస్తోందని , సేవా భావన, క్రమశిక్షణ, సమర్పణతో రామకృష్ణ సేవా సమితి సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోందని, విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ, పరిశ్రమ నిపుణులతో నిర్వహించే వర్క్షాప్లు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్క్షాప్ను విజయవంతం చేశారు.










# ఉపాధి హామీ చట్టం పేరు బిజెపి కేంద్ర ప్రభుత్వం మార్చడం దుర్మార్గం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ ఆలీ.

మార్కాపురం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 5: మార్కాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ.కార్యదర్శులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్



మహబూబ్ ఆలీ వినతి పత్రాలు అందజేశారు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన విబి-రామ్-జి చట్టాన్ని అమలు పరచకుండా పాత చట్టాన్ని కొనసాగించాలని మార్కాపురం మండలంలోని రాయవరం, నాయుడుపల్లి, పెద్ద యాచవరం, దరిమడుగు, ఈడుపూరు, శివరాంపురం మరియు కొండేపల్లి గ్రామపంచాయతీ అధికారులకు కార్యదర్శులకు ఈ వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు షేక్ సైదా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.జరిగినదిగ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం, ఉపాధి కల్పించడం కోసం 2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ



నాయకత్వంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలో మహాత్మా గాంధీ పేరుతో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నేటి మోడీ ప్రభుత్వం నీరుగార్చే విధంగా ,క్రమంగా రద్దు చేయాలని దురుద్దేశంతో మహాత్మా గాంధీ పేరును సైతం ఆ పథకానికి తొలగించి కొత్త చట్టం



తీసుకు వచ్చినందుకు నిరసనగా అనేక గ్రామల్లో పంచాయతీ ప్రజలకు పంచాయతీ కార్యదర్శులకు ఈ క్రింది అభ్యంతరాలు తెలియజేస్తున్నాము. విన్నపాన్ని తెలపడం జరిగినది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడమే.కొత్త చట్టంలో పనిని కూలీలకు హక్కుగా కాకుండా కానుకగా మార్చడం, ప్రభుత్వం ముందుగా



నిర్ణయించిన పనులకే పరిమితమవడం వల్ల కూలీలు పనిని హక్కుగా పొందడం బలహీనపడుతుంది. పాత చట్టం ప్రకారం 90% నిధులు కేంద్రమే బరాయిస్తూ ఉండగా కొత్త చట్టంలో 60 శాతం నిధులు మాత్రమే ఇచ్చి మిగిలిన 40% రాష్ట్రాలు సమకూర్చుకోవాలంటే రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపడమే ఆర్థికంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాలకు ఇది శాపంగా మారింది.ఇది ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా ఉంది. వ్యవసాయ సాగు సమయంలో 60 రోజులు పథకం నిలిపేసే అధికారం రాష్ట్రాలకు ఇవ్వడం వల్ల కూలీలు బేరమాడే శక్తి తగ్గి తక్కువ వేతనాలకి వ్యవసాయ పనులకు వెళ్ళవలసి వస్తుంది. 5.రాష్ట్రాల పరిమితులను కేంద్రమే నిర్ణయించడం వల్ల ప్రతిపక్షలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు తగ్గించే అవకాశం ఉంది. ఇటువంటి కొత్త మార్పులు పేదల జీవనోపాధిని దెబ్బతీస్తాయి. కనుక మాకు ఉన్న తీవ్రమైన అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని పాత చట్టాన్ని అమలులో ఉంచాలని మా విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అభ్యర్థిస్తూ, మార్కాపురం మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శులకు వినతి పత్రాన్ని అందజేశారు.

# ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ కు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అరుదైన అవార్డు

చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వం తరపున విశాఖపట్నంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెసి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ ముఖ్యఅతిథిగా ఆహ్వానించి అరుదైన అవార్డు మెమొంటో అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ అఫేర్స్ ద్వారా జరిగిన సభలో ఫార్మర్స్ వైస్ ఛాన్సర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ డాక్టర్ ముర్రి ముత్యాల నాయుడు. అండర్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ రాజకుమార్ డిప్యూటీ డైరెక్టర్ మై భారత్ విశాఖపట్నం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జి మహేశ్వరరావు చేతులమీదుగా జమాల్ ఖాన్ కు మెమొంటోను అందజేసి శాలువాతో సన్మానించారు. విశాఖపట్నంలో మై భారత్ విశాఖపట్నం పేరుతో ఏర్పాటైన ఈ సభకు చత్తీస్గడ్ జార?ండ్ ఒరిస్సా రాష్ట్రాల నుండి స్పోర్ట్స్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మొహమ్మద్ జమాల్ ఖాన్ సభను ఉద్దేశించి మాట్లాడారు. యువకులు దేశానికి వెన్నెముకగా ఉంటారని యువశక్తి దేశానికి దిశ నిర్దేశం గా ఉంటూ బలీయంగా ఉండేటట్లు తోడ్పాటుగా ఉంటుందని అన్నారు. దేశ భవిత దేశ పురోభివృద్ధి, ప్రపంచ దేశాల్లో గుర్తింపు తేవాలన్న యువశక్తి పైనే ఆధారపడి ఉందన్నారు. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలు గుర్తు చేశారు. ప్రతి ఒక్క యువకుడు శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని క్రమశిక్షణ దేశభక్తి మంచి ఆహారం అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. నేడు దేశవ్యాప్తంగా ప్రజలను కలవర పెడుతున్న భయంకర వ్యాధులు వాటి నుండి జాగ్రత్తలు పాటించాలని ఆహార అలవాట్లను ఆరోగ్యానికి మేలు చేకూరేలా చేసుకోవాలని అప్పుడే మంచి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా సిద్ధిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. నేటి ఆధునిక కాలంలో యువత అన్ని రకాల రంగాలలో రాణిస్తుందని ప్రపంచ




దేశాలకు తీసిపోని విధంగా ఎదగాలని మన భారత దేశంలో భారతీయుడుగా పుట్టి దేశ విదేశాల్లో సాంకేతికా రంగంలో దూసుకుపోతున్నారని తెలిపారు...

### విజ్ఞానం వికాసమే భారత దేశ భవితవ్యం..

విజ్ఞానంతో పాటు వికాసమే భారత దేశ సౌభాగ్యత్వానికి భవితవ్యం అని ప్రతి ఒక్కరు గెలుపుని స్ఫూర్తిగా తీసుకొని దేశ భవిష్యత్తును ప్రపంచ దేశాల మూలలకు చాటేలా పాటుపడాలన్నారు. మేధావులు విద్యావంతులు గొప్ప సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువత దృష్టి తన ఎదుగుదలతో పాటు దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చేలా ఆలోచనలో ఉండాలని ఒక్క ఆలోచన 100 మందిని కదిలించేలా ఉండాలన్నారు. భారతదేశంలో విద్యావంతులు మేధావులకు కరువు లేదని వారే మనకి ఆదర్శమని వారు చూపిన మార్గంలో నడిచినట్లయితే విజయం సిద్ధిస్తుందన్నారు. అనంతరం పలువురిని శాలువాలు మెమొంటోళ్లు అందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అండర్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జీ మహేశ్వర రావు డిప్యూటీ డైరెక్టర్ మై భారత విశాఖపట్నం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వరరావు స్కూల్ ఆఫ్ జర్నలిజం న్యూఢిల్లీ నుండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపు పై ప్రభుత్వం గుడ్ న్యూస్... ముందుగా వాళ్లకే...



(నేటి శుభోదయ సిద్దిపేట రిపోర్టర్... లింగాల బాబు): దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఎన్నికల హామీలను అమలు చేయడమే లక్ష్యంగా. ఆసరా పింఛన్ల పెంపుతో పాటు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సంక్షమ పథకాలను అమలు చేస్తుంది. ఈ క్రమంలోనే ముఖ్యంగా దివ్యాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మేరకు వృద్ధులు, ఇతర వర్గాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.2,016 పింఛన్ను రూ.4,000కు, అలాగే దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.4,016 పింఛన్ను రూ.6,000కు పెంచే దిశగా ఆర్థిక శాఖతో కలిసి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని

### ఆర్థిక శాఖ ప్రణాళిక...

ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, ఇతర వర్గాలకు ఇస్తున్న రూ.2,016 పింఛన్ను రూ.4,000కు, దివ్యాంగులకు అందుతున్న రూ.4,016 పింఛన్ను రూ.6,000కు పెంచే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఆర్థిక శాఖ ప్రణాళికల మేరకు ముందుగా దివ్యాంగులకు పెంపు అమలు చేసి, ఆ తర్వాత దశలవారీగా మిగిలిన వర్గాలకు వర్తింపజేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపైనా ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

### 44 లక్షల మంది...

దివ్యాంగుల సంక్షమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 44 లక్షల మంది వివిధ వర్గాల ప్రజలు ఆసరా పింఛన్లను పొందుతున్నారని గుర్తు చేశారు. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తో ఫోన్ లో చర్చించామని, త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీస్తుల్లి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

### మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం...

విద్యా రంగంలోనూ కీలక మార్పులు రానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంధులు, బధిర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఇప్పటివరకు పదో తరగతి వరకే పరిమితమైన బ్రెయిలీ లిపి పుస్తకాలను ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయి వరకు విస్తరించనున్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా దాదాపు 8 వేల మందికి ఉచితంగా సహాయక పరికరాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అంతేకాకుండా, దివ్యాంగ జంటల వివాహాలకు కల్యాణలక్ష్మి పథకంతో పాటు అదనంగా మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొత్తగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఈ చర్యలు అమలైతే రాష్ట్రంలోని లక్షలాది దివ్యాంగ కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా పెద్ద ఊరట లభించనుందని ప్రభుత్వం భావిస్తోంది అని తెలియజేసారు.



# లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పిఅబశ్రీశ్రీ. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 క్రింద పని ప్రదేశాలలో మహిళలను వేధింపులకు గురి చేయడం నేరం క్రింద పరిగణించాలని తెలిపారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పని చేసే కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీలో 50 శాతం మహిళలు ఉండాలని అన్నారు. 10 మంది కంటే తక్కువ సిబ్బంది






ఉన్న కార్యాలయాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ ఆధ్వర్యంలోనీ కమీటీకి ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాకుండా ఫ్యాక్టరిలు, వాణిజ్య సంస్థలు, ప్రైవేట్ సంస్థలలో అంతర్గత ఫిర్యాదు కమీటీలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిల్డ్రన్ హోమ్ లో ఉండే అనాథ పిల్లలకు సంబంధిత కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫిట్, ఆరోగ్యశ్రీ కార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 కు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా సంక్షమ అధికారిణి వి. విజేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాసరావు, డి. హెచ్. ఈ. డబ్ల్యూ సమ్రీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 72 వసంతాలు పూర్తి చేసుకున్న ఖమ్మం జిల్లా

## ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో నడిపించిన కలెక్టర్లు వీరే

ఖమ్మం, నేటి శుభోదయ ::: 1953లో అవతరించిన ఖమ్మం జిల్లా 72 వసంతాలు పూర్తి చేసుకుందని, ఈ సుదీర్ఘ కాలంలో ఎంతోమంది ఐఏఎస్ అధికారులు జిల్లా కలెక్టర్లుగా ప్రజలకు సమర్థవంతమైన పరిపాలనను అందించి ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో నడిపించారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. 1953 నవంబరు ఒకటవ తేదీ నుండి 2025 జూన్ 13వ తేదీ వరకు 50 మంది జిల్లా కలెక్టర్లుగా పనిచేశారని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మొట్టమొదటి కలెక్టర్ గా జివి. భట్ 1953 నవంబర్ 1 వ తేదీ నుండి 1956 అక్టోబర్ 25వ తేదీ వరకు పనిచేశారు. తర్వాత కాలంలో ఎం ఏ.హమీద్, ఆర్ ఎస్. ప్రకాశరావు, జె ఎ. ధర్మరాజ్ , పిసి. జేమ్స్ , సయ్యద్ హసీం అలీ, బి.ఎన్. జయసింహ్మ్.వి నటరాజన్ , వి. శ్రీనివాసాచారి, ఎం. అసదుల్లా సయ్యద్ , పీఎస్. కృష్ణన్, అంజాద్ అలీఖాన్, ప్రేమ్ రాజ్ మాధుర్, ఆర్. పార్థసారథి, గులాం జిలాని, ఆర్. పార్థసారథి పి వి ఆర్. ప్రసాద్, ఎస్. బెనర్జీ, డి.సుబ్బారావు,. లక్ష్మనారాయణ, సి. వెంకటేశ్వరరావు, వి. వేణుగోపాలరావు,పీకే.రస్తోగి , ఆర్ హెచ్. క్వాజా , ఐ వై ఆర్. కృష్ణారావు, వి. శర్మారావు, ఎస్ కే. సిన్హా, పి. సుబ్రహ్మణ్యం, అబశ్రీశ్రీ లక్ష్మ పార్థసారథి భాస్కర్, ఎ పి. సాహిని , ఎం. నరసింహారావు, నీరబ్ కుమార్ ప్రసాద్, మహమ్మద్ అలీ రఫత్, ఎ. గిరిధర్, అరవింద్ కుమార్, రాజేంద్ర నరేంద్ర నిమ్జే, సాల్మన్ ఆరోకియా రాజ్, శశిభూషణ్ కుమార్, అబశ్రీశ్రీ వి. ఉషారాణి, డాక్టర్ ఎన్. నాగేశ్వరరావు, మహమ్మద్ అబ్దుల్ అజీం, సిద్ధార్థ జైన్, ఐ ఎస్. శ్రీ నరేష్, డాక్టర్. ఇలంబర్తి, డిఎస్. లోకేష్ కుమార్ , ఎం. దానకిషోర్, డిఎస్. లోకేష్ కుమార్ , ఆర్ వి. కర్ణన్ , బిపి. గౌతమ్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం జిల్లా కలెక్టర్లుగా పనిచేశారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి ఉన్నారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ఎ. గిరిధర్ అత్యధిక కాలం పనిచేశారు. 1998 జూన్ 20వ తేదీన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గిరిధర్ 2002 జూలై 11వ తేదీ వరకు నాలుగు సంవత్సరాల 21 రోజులు పనిచేయడం విశేషం. ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన జిల్లా కలెక్టర్ లందరూ అభినందనీయులు.

# మొట్టమొదటి కాలుష్య నియంత్రణ నౌకను ప్రారంభించిన రక్షణమంత్రి

పనాజి : రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మొట్టమొదటి కాలుష్య నియంత్రణ నౌక 'సముద్ర ప్రతాప్'ను ప్రారంభించారు. సోమవారం దక్షిణ గోవాలోని వాస్కోలోని గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (జిఎస్ఎల్ ) వద్ద ఈ నౌక జలాల్లోకి ప్రవేశించింది. రక్షణమంత్రితో పాటు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ మరియు ఐసిజి డైరెక్టర్ జనరల్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నౌకను గోవాలోని ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి) స్వదేశీయంగా రూపొందించి, నిర్మించింది. డిసెంబర్‌లో ఈ నౌకను అధికారికంగా జిఎస్ఎల్‌లోని కోస్ట్‌గార్డ్‌కు అప్పగించారు. జిఎస్ఎల్ నిర్మించిన 114.5 మీటర్ల నౌకలో 60శాతం కంటే ఎక్కువ స్వదేశీ సామాగ్రిని వినియోగించారు. 4,200 టన్నుల బరువు కలిగిన ఈ నౌక 22 నాట్లకంటే ఎక్కువ వేగంతో 6,000 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించగలదని అధికారులు తెలిపారు. సముద్ర కాలుష్య నియంత్రణ నిబంధనలు, సముద్ర చట్ట అమలు, భారతదేశ ప్రత్యేక ఆర్థిక మండల భద్రతను నిర్వహించనుందని అన్నారు.

# అమెరికా సైన్యం దాడిలో వెనిజులాలో 32 మంది క్యూబా అధికారులు మృతి

కారకాస్ : ఈ వారాంతంలో అమెరికా సైన్యం వెనిజులాలో జరిపిన ఆపరేషన్‌లో 32 మంది క్యూబా అధికారులు మృతి చెందారు. ఈ విషయాన్ని క్యూబా ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. కరేబియన్ దేశ సైన్యం (అమెరికా) నిర్వహిస్తున్న ఒక మిషన్‌లో వెనిజులా ప్రభుత్వ అభ్యర్థన మేరకు క్యూబా సైన్యం, పోలీసులు అధికారులు పాల్గొన్నారని ఆదివారం రాత్రి క్యూబా మీడియా వెల్లడించింది. గత కొన్ని సంవత్సరాలుగా వెనిజులా కార్యకలాపాల్లో సహాయం చేయడానికి క్యూబా తన సైనిక, పోలీసు దళాలను పంపింది. ఈ నేపథ్యంలో ఈ వారాంతంలో క్యూబన్లు మరణించారని పుకార్లు వినిపించాయి. ఈ వార్తలకు బలం చేకూరేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. 'మీకు తెలుసా నిన్న చాలామంది క్యూబన్లు చంపబడ్డారు' అని ఆయన అన్నారు. ఆయన ఆదివారం రాత్రి ఫ్లోరిడా నుండి వాషింగ్టన్‌కు తిరిగి వెళుతూ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. 'శనివారం (జనవరి 3) అమెరికా సైన్యం జరిపిన ఆపరేషన్‌లో మావైపు ఎలాంటి మరణం లేదు. ఇతరుల వైపే మరణాలు సంభవించాయి' అని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు, ఆయన భార్యను నార్కో టెర్రరిజం నేరారోపణపై విచారించడానికే వారిని పట్టుకుంది అని ట్రంప్ చెప్పారు. ఈ నేపథ్యంలో అమెరికన్ పేలుళ్లలో చాలామంది మృతి చెందారని వెనిజులా ప్రభుత్వం అంగీకరించినప్పటికీ.. ఎంతమంది మృతి చెందారో స్పష్టంగా ధృవీకరించలేదు. మరోవైపు మరణించిన క్యూబా అధికారులకు క్యూబా ప్రభుత్వం రెండు రోజుల సంతాప దినాలు ప్రకటించింది. మాజీ అధ్యక్షుడు, విప్లవాత్మక నేత రావుల్ కాస్ట్రో, అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్ కానెల్ అధికారుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. మృతుల పేర్లు, వారు నిర్వహించిన పదవులను క్యూబా అధికారులు వెంటనే వెల్లడించలేదు. 'భద్రత, రక్షణ కోసం వారి బాధ్యతలకు విశ్వాసపాత్రంగా మా స్వదేశీయులు విధిని గౌరవంగా వీరత్వంతో నెరవేర్చారు. అమెరికా సైన్యం చేసిన దాడిలో వారు ప్రత్యక్ష పోరాటంలో పాల్గొని వారు కన్నుమూశారు' క్యూబా అధికారిక ప్రకటన పేర్కొంది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో కూడా వారంతంలో వెనిజులాలో క్యూబా ప్రమేయాన్ని ఎత్తిచూపారు. మదురోను వారు ఆసరాగా చేసుకుని ఆయన అంతర్గత భద్రతా యంత్రాంగానికి క్యూబన్లు నాయకత్వం వహిస్తున్నారని మార్కో వ్యాఖ్యానించారు. మదురోను రక్షించడంలో సహాయపడే గార్డులు క్యూబన్లు అని అందరికీ తెలిసిన విషయమే. మదురో గూఢచారి సంస్థ క్యూబన్లతో నిండి ఉంది అని మార్కో అన్నారు.

# భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తాం : ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్ : భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. భారత్‌పై టారిఫ్‌లను మరింత పెంచనున్నట్లు తెలిపారు. ఫ్లోరిడా నుండి వాషింగ్టన్ డిసికి వెళ్లే మార్గంలో ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రధాని మోడీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం ముఖ్యం. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే.. మేము మరిన్ని టారిఫ్‌లను విధిస్తాం" అని పేర్కొన్నారు. ట్రంప్ భారత్‌పై విధించిన టారిఫ్‌ల కారణంగానే భారత్ ఇప్పుడు రష్యన్ చమురు కొనుగోళ్లను గణనీయంగా తగ్గించిందని అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. ఎయిర్‌ఫోర్స్‌వన్‌లో ట్రంప్‌తో పాటు లిండ్సే గ్రాహం కూడా ఉన్నారు. రష్యన్ చమురు కొనుగోలు చేసే దేశాల దిగుమతులపై 500శాతం టారిఫ్‌లు విధించే టారిఫ్ బిల్లు గురించి గ్రాహం వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలంటే, రష్యా భాగస్వామ్యులపై ఒత్తిడి తీసుకురావాలని గ్రాహం పేర్కొన్నారు. ఆంక్షలు రష్యాను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. రష్యా చమురును కొనుగోలు చేసినందుకే భారత్‌పై అమెరికా 25శాతం సుంకం విధించిందని అన్నారు.

# బ్లాక్ మెయిలర్ పై చర్యలు తీస్కోండి..!!

## అధికారులు కు పిర్యాదు చేసిన డాక్టర్ రెడ్డీస్ ఎంక్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీ సాయి నగర్ కాలనీ అసోసియేషన్

## కాలనీ నివాసితులకు రక్షణ కల్పించాలని మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులకు వినతి



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ మియాపూర్ జనవరి 05, 2026.: మియాపూర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ రెడ్డీస్ ఎంక్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ పరిసర ప్రాంతాల్లో గృహ నిర్మాణ దారులపై వివిధ రకాలుగా వేదిస్తున్న వ్యక్తి పై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేశారు. అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన పిర్యాదు వివరాలు పత్రికా ప్రకటన విడుదల చేశారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం టి. సంతోష్ రెడ్డి స/ని సుధాకర్ రెడ్డి, మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా హైదరాబాద్ లోని మియాపూర్ లోని జనచైతన్య కాలనీలోని ప్లాట్ నెం.63 సై.నెం. 44 వద్ద తన హోటల్ నడుపుతున్నాడు. సాయంత్రం వేళల్లో, అతను మత్తు పానీయాలు, ముఖ్యంగా మద్యం అమ్ముతున్నాడు మరియు సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. మేము పదే పదే బెదిరింపులు ఎదుర్కొంటున్నప్పటికీ, అతను మమ్మల్ని బెదిరిస్తున్నాడు, తనకు ప్రభావవంతమైన రాజకీయ నాయకులు మరియు దుండగుల మద్దతు ఉందని మరియు అతనికి తెలిసిన న్యాయవాదులందరూ తన నియంత్రణలో ఉన్నారని చెబుతాడు. ఎవరూ తనను ఏమీ చేయలేరని మరియు తన దారికి అడ్డంగా ఉన్న వారిని ఎలా బెదిరించాలో మరియు ఎలా వ్యవహరించాలో తనకు తెలుసని అతను ప్రగల్భాలు పలుకుతున్నాడు. కాలనీలో ఎవరినీ శాంతియుతంగా జీవించనివ్వనని మరియు తప్పుడు కేసులు నమోదు చేసి వారిని ఎలా వేధించాలో తనకు తెలుసని చెబుతూ కాలనీ నివాసితులను బెదిరిస్తున్నాడు. సాయంత్రం వేళల్లో హోటల్ దగ్గర ఉన్న ప్రతి ఒక్కరికీ మత్తు పానీయాలు సరఫరా చేస్తూ, చుట్టుపక్కల కాలనీల నివాసితులలో భయం మరియు ఆందోళన కలిగిస్తున్నాడు. రాజకీయ అండదండలు, గూండాలు మరియు అతనికి తెలిసిన న్యాయవాదుల మద్దతుతో, అతను మాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడు, మున్సిపల్ అధికారులకు మరియు +నవీజ కమిషనర్లకు అనేక నోటీసులు జారీ చేస్తున్నాడు, మాపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నాడు, తప్పుడు సమాచారం అందిస్తున్నాడు మరియు అనేక విధాలుగా మమ్మల్ని భయపెడుతున్నాడు. కాబట్టి, మా కాలనీ అసోసియేషన్ మరియు మా కాలనీ నివాసితులను పరిగణనలోకి తీసుకుంటే. ఈ విషయంపై దర్యాప్తు చేయాలని, సంతోష్ రెడ్డి మరియు అతని సహచరులు నివాస ప్రాంతంలో చేస్తున్న సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని మరియు వారి నుండి కాలనీ నివాసితులకు రక్షణ కల్పించాలని మేము మున్సిపల్ అధికారులు మరియు పోలీసు అధికారులను కోరుతున్నాము అని తెలిపారు. అతనికి సహకరిస్తున్న వారిపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు. సంతోష్ రెడ్డి ఇంటి యజమాని మూర్తి బి ఎన్ వ్, హోటల్ వ్యాపార సముదాయ యజమాని మల్లేశ్వరి వంటి వారు సైతం అతనికి సహకరిస్తున్నారని తెలిపారు. వారిపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఎంక్లేవ్ కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ , బి ఎన్ వ్, పరిసర ప్రాంతాల గృహ నిర్మాణ దారులను టార్గెట్స్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రెడ్డీస్ ఎంక్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జి.జ్ఞాన్ శేఖర్ (ప్రెసిడెంట్) వీరభద్రరావు (వైస్ ప్రెసిడెంట్) పి పూర్ణానందం (ప్రధాన కార్యదర్శి) ఎం శివయ్య (మాజీ ప్రెసిడెంట్)దామోదర్ రెడ్డి (ప్రెసిడెంట్ - శ్రీ సాయి నగర్ కాలనీ),కాలనీవాసులు వెంకటేష్ శ్రీనివాస్,వెల్డింగ్ రాజు, కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# తిరగలి చూడాలి!

## ఆధ్యాత్మికథ



ఓ ఉదయం పాండిచ్చేరి పట్టణం నుంచి కారులో ఒక జంట తిరుమల కొండకు దర్శనానికి బయలుదేరింది. వారిది పాండిచ్చేరి స్వంత పట్టణమైనా, ప్రస్తుతం వారు అమెరికాలో నివసిస్తూ ఉన్నారు. దారి మధ్యలో తిరువళ్ళూరు వద్ద కారు పంక్చర్ అయ్యింది. కారును రోడ్డు పక్కన ఆపి టైరు మార్చుకోవడానికి అవస్థలు పడుతూ ఉన్నారు. అదే దారిలో తిరువళ్ళూరు నుంచి తిరుమలకు మరో జంట వెళ్తూ ఉన్నారు. ఆ తిరువళ్ళూరు జంట, పాండిచ్చేరి జంటను చూసి కారు ఆపింది. సమస్య తెలుసుకుని టైరు మార్చడంలో సహాయం చేయసాగారు. మాటల్లో రెండు జంటలూ దేవుని దర్శనానికి తిరుమలకు వెళ్తున్నట్లు తెలుసుకుని సంతోషపడ్డారు. పాండిచ్చేరి జంట కొంచెం ఒత్తిడితో ఉన్నట్లు గుర్తించింది తిరువళ్ళూరు జంట. దర్శనానికి ఇంకా చాలా సమయం ఉంది కదా, ఎందుకు ఆదుర్దా పడుతున్నారని అడిగింది."మేము దారిలో ఉన్న నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళాలి. అక్కడ శ్రీ పద్మావతీ శ్రీనివాసుల దర్శనం చేసుకుని తిరగలి చూసి ఆపైన కొండకు రావాలి" అని సమాధానమిచ్చింది పాండిచ్చేరి జంట. "అవునా... నారాయణవనం అనేది స్వామివారికి కళ్యాణం జరిగిన ప్రదేశమని తెలుసు. కానీ తిరగలి గురించి తెలియదు. అక్కడి తిరగలి అంత విశేషమైనదా?" అని ఎదురు ప్రశ్న వేశారు. "ఎంతో విశేషమున్న తిరగలి అది. తప్పకుండా చూసి తీరాలి. గుడిలోని పద్మావతి అమ్మవారి ఆలయం పక్కన ఉంటుంది. స్వామివారి పరిణయోత్సవ వేడుకల్లో నలుగుపిండి, వడియాల పిండి, పసుపును విసరిన తిరగలి అది. వేల సంవత్సరాలైనా అది చెక్కు చెదరలేదు. మనవారు దాన్ని భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నారు" అని వివరించారు. "అయ్యో... మేము ఇంత దగ్గర ఉండి కూడా ఇన్నాళ్ళూ చూడలేకపోయామే. మీరు అమెరికానుంచి వచ్చి దాన్ని చూస్తున్నారు" అని ఆశ్చర్యపోయారు. ఇంతలో టైరును మార్చే పని పూర్తయ్యింది. అందరూ కలిసి నారాయణవనం వెళ్ళారు. ఏడుకొండలస్వామి ఎరుకలసాని వేషంలో ఆ పుర వీధుల్లోనే తిరిగినాడని తెలుసుకుని పులకరించిపోయారు. ఆకాశరాజు పుత్రిక పద్మావతిగా అవతరించిన శ్రీ మహాలక్ష్మిని శ్రీనివాసుడు వివాహమాడిన పుణ్యక్షేత్రాన్ని కనులారా చూశారు. అమ్మవారు విహారం చేసే విమాన ప్రదక్షిణ మార్గంలో పసుపు కుంకుమలు పెట్టి ఉన్న తిరగలి కనిపించింది. అంత పెద్ద తిరగలిని తామెప్పుడూ చూడలేదని ఆశ్చర్యపోతూ ముక్కుమీద వేలు వేసుకున్నారు. తిరగలిని భక్తిభావంతో తాకిన ఆ నలుగురూ పరవశించిపోయారు. తిరగలిని చూస్తూ ఎంతో బలవంతులైతే కానీ దాన్ని తిప్పలేరని అనుకున్నారు. అప్పట్లో మనుషులు అంత బలంగా ఉండేవారు కాబట్టి అది సాధ్యమయిందని తిరగలికి దణ్ణం పెట్టుకుని తిరుమల ప్రయాణం కొనసాగించారు.

# డాక్టరమ్మలు తగ్గిపోతున్నారు!

## ఎంబీబీఎస్‌లో పెరిగిన విద్యార్థినులు వృత్తిలో చేరాక మానేస్తున్న వైద్యులు అనుకూలంగా లేని పరిస్థితులే కారణం

## భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి దెబ్బే! 'బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్' నివేదిక



డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్లకు ఎదురవుతున్నాయి. మెడలో స్టెతస్కోప్ ధరించి, డాక్టరమ్మ చిరునవ్వుతో కనిపిస్తే చాలు.. జబ్బు సగం నయం అయినట్లే ఉంటుంది. కానీ ఇప్పుడా డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్లకు ఎదురవుతుండటం దురదృష్టకరమే కాదు, దేశ ఆరోగ్య వ్యవస్థకే నష్టం. ఇండియాలో ఎంబీబీఎస్ చదివే మహిళల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. ప్రాక్టీస్ చేసే సమయానికి మహిళా పట్టభద్రులుబీ ఉద్యోగంలో చేరి కొంత కాలం పని చేసిన తర్వాత మహిళా డాక్టర్లు వైద్య వృత్తిని వదిలిపెట్టేస్తున్నారట. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బి.సి.జి.)ఉ దస్రా అనే స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక 'అడ్వాన్సింగ్ విమెన్ ఇన్ లీడర్‌షిప్ ఇన్ హెల్త్ కేర్'లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అనుకూలంగా లేని పరిస్థితులే అందుకు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది.

### తీవ్రమైన ఒత్తిడి

పురుష డాక్టర్ల కంటే మహిళా డాక్టర్లు ఎక్కువ మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. నివేదిక ప్రకారం, సుమారు 87 శాతం మంది మహిళా డాక్టర్లు మానసిక అలసటతో విధులను నిర్వర్తిస్తున్నారు.

ఇల్లుఉఆసుపత్రి

ఆసుపత్రిలో వారానికి 60 నుండి 80 గంటల కఠినమైన పని వేళలతో పాటు ఇంట్లో పిల్లల పెంపకం, ఇతర కుటుంబ బాధ్యతలు కూడా మహిళలే చూసుకోవాల్సి వస్తోంది. ఈ రెండు రకాల బాధ్యతలను సమన్వయం చేసుకోలేక లేడీ డాక్టర్లు తమకు ఇష్టమైన వైద్య రంగాన్ని వదులుకోవలసి వస్తోంది.

భద్రతా సమస్యలు

మహిళా డాక్టర్లకు పని ప్రదేశంలో భద్రత అనేది పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా చిన్న నగరాల్లో పనిచేసే వారిలో 70 శాతం కంటే ఎక్కువ మంది తాము సురక్షితంగా లేమని భావిస్తున్నట్లు తెలిపారు.

ప్రోత్సాహ లేమి

పని వేళలు అనుకూలంగా లేకపోవడం, ప్రసూతి సెలవుల తర్వాత తిరిగి చేరడానికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వంటివి మహిళా వైద్యులను వెనక్కి లాగుతున్నాయి. అలాగే, వైద్య వృత్తిలో ఉన్నత పదవుల్లో మహిళలు తక్కువగా ఉండటం వల్ల మహిళా వైద్యుల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు.

ప్రభావం

మహిళా డాక్టర్లు వృత్తిని వదిలితే భవిష్యత్తులో గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో డాక్టర్ల కొరత ఏర్పడుతుంది. ఇది దేశ ఆరోగ్య వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

పరిష్కారం

పని ప్రదేశంలో మహిళా డాక్టర్ల భద్రతను పెంచటం పని వేళల్లో వెసులుబాటును కల్పించటం సమానమైన పనికి సమాన వేతనం పదోన్నతుల్లో సమానత్వం

గణాంకాలు.. ముఖ్యమైన అంశాలు

వృత్తిలో లేనివారు

పురుషుల్లో కేవలం 5ఉ10 శాతం మంది మాత్రమే ఖాళీగా ఉండగా, మహిళా పట్టభద్రుల్లో 30 శాతం మంది వైద్య వృత్తిలో కొనసాగటం లేదు.

స్పెషలైజేషన్‌లో వ్యత్యాసం

సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలలోని మొత్తం నిపుణుల్లో మహిళల వాటా 10 శాతం కంటే తక్కువే.

ప్రవేశాలలో కొరత

దేశ వ్యాప్తంగా ఇంకా 7ఉ8 లక్షల మంది వైద్య నిపుణుల అవసరం ఉన్నప్పటికీ, సుమారు 60ఉ70 వేల మంది మహిళా నిపుణులు వైద్య వృత్తిలోకి ప్రవేశించటం లేదు.

నర్సుల్లో మహిళలే అధికం

దేశంలోని ఆసుపత్రుల్లో ఉన్న నర్సుల్లో సుమారు 70ఉ85 శాతం మహిళలే. కానీ, డాక్టర్లలో సీనియర్ లీడర్‌షిప్ విభాగాల్లో మాత్రం మహిళల సంఖ్య 20 శాతానికే పరిమితమైంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620